
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



బుధవారం అక్టోబరు 29 2025 | సంపుటి :03 | సంచిక :117 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,





## కాకినాడకు 150 కి.మీ దూరంలో


# మొంథా తీవ్ర తుపాను..

## రాత్రికి తీరం దాటే అవకాశం



# మహా ముప్పు..

అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తీవ్ర తుపాను ప్రస్తుతం విశాఖకు దక్షిణంగా 250 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 150 కి.మీ, మచిలీపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 70 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 15 కి.మీ వేగంతో కదులుతున్నట్టు వాతావరణశాఖ తెలిపింది. ఇది ఉత్తర వాయవ్యంగా కదిలి.. ఇవాళ రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముంది.



తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

ఉభయ గోదావరి జిల్లాల్లో గాలుల తీవ్రత మొదలైంది. కాకినాడ తీరంలో ఇప్పటికే సముద్ర కెరటాలు ఎగసిపడుతున్నాయి. కాకినాడ, యానాం తీర ప్రాంతాలకు ఉప్పెన ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

యానాంలోని కనకలపేట, గెస్ట్‌హౌస్, పాత కోర్టు భవనం, ఎస్ఆర్‌కే కళాశాల వద్ద చెట్లు నేలకూలాయి. నేలకూలిన చెట్లను ఎప్పటికప్పుడు సహాయ సిబ్బంది తొలగిస్తున్నారు. అగ్నిమాపక, విద్యుత్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే



### కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం

### మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. పేజి 2లో

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

### 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

### చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు.

పేజి 2లో

## మావోయిస్టులకు భారీ దెబ్బ



- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శిశధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

2లో

## తెలుగు రాష్ట్రాల్లో వార్ రూమ్‌లు ఏర్పాటు చేయండి: కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



దిల్లీ: 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగురాష్ట్రాల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు.

## పత్తిరైతులకు శుభవార్త






- నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు
- పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు

రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని పేజి 2లో

## హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణకు కేసీఆర్ నివాళులు



హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు తండ్రి, తన బావ తన్నీరు సత్యనారాయణ పార్థివదేహం వద్ద భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులర్పించారు. అనంతరం తన సోదరి లక్ష్మి, హరీశ్‌రావును ఆయన ఓదార్చారు. హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. కేసీఆర్ అక్కడికి వెళ్లి నివాళులర్పించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం అక్టోబరు 29 2025

# బాలలకు కృత్రిమ మేధ అవసరమా

వచ్చే విద్యా సంవత్సరం (2026-27)లో పాఠశాల విద్యలో మూడవ తరగతి నుంచి కృత్రిమ మేధ (ఏఐ) పాఠ్యాంశాలను ప్రవేశపెట్టనున్నట్టు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రకటించింది. డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణతో రూపొందే ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా భావి శ్రామికశక్తిని తీర్చిదిద్దే లక్ష్యంతో పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్య ప్రణాళికను అమలుపరచనున్నట్టు కేంద్రం వెల్లడించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి రాష్ట్రాల విద్యా మంత్రిత్వశాఖలు కూడా ఏఐ పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు పూనుకున్నాయి.


విద్యార్థులకు ఏఐ పరిజ్ఞానాన్ని బోధించేందుకు కేంద్ర ప్రభుత్వం జూలై 2025లో 'SOAR Initiative (Skilling for AI Readiness)'ను ప్రారంభించింది. దీని ద్వారా సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్)కు అనుబంధంగా ఉన్న దాదాపు 18 వేల పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి ఏఐను ఒక 'నైపుణ్య విషయం'గా బోధిస్తున్నారు. 6, 7, 8 తరగతులకు మూడు విభిన్న '15 గంటల' బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కృత్రిమ మేధపై బాలలకు అవగాహన కలిగించడం, దానిని ఆచరణాత్మకంగా అనువర్తింపచేయడం, ఏఐ వినియోగంలో ఉత్పన్నమయ్యే సామాజిక చిక్కులను పిల్లలు అర్థం చేసుకోవడమే ఈ కార్యక్రమాల లక్ష్యంగా ఉన్నది. ఇక 9, 10, 11, 12 తరగతులకు '150 గంటల' ఎలెక్టివ్ కోర్సుల (విద్యార్థులు తమ వ్యక్తిగత ఆసక్తులు, భావి వృత్తి జీవిత లక్ష్యాలు లేదా తమ ప్రధాన పాఠ్యాంశాలతో సంబంధం లేకుండా కొత్త విషయాలను అధ్యయనం చేయడం ఆధారంగా ఎంచుకునే ఐచ్ఛిక కోర్సులు)ను బోధిస్తున్నారు. చాలా కొద్ది విశ్వవిద్యాలయాలు ఈ ఏడాది సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ కోర్సులను తప్పనిసరి చేశాయి. సమస్త విద్యా విభాగాలకు ఏఐ బోధన తప్పనిసరికాదు. కనుక ఆలోచనాపరులు ఒక ప్రశ్న అడిగి తీరాలి: పాఠశాలల్లో ఏఐ బోధనకు ఇంత తొందర ఎందుకు? కృత్రిమ మేధ మన జీవితాలను పలు విధాలా ప్రభావితం చేయనున్నదనడంలో సందేహం లేదు. 'ప్రపంచ ఏఐ ప్రమాణాలను రూపొందించడంలోను, ఏఐ సాంకేతికతల అభివృద్ధి, అనువర్తనాలలోను ప్రధానపాత్ర వహించాలని భారత్ ఆకాంక్షిస్తోంది. దీనిపై ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. అయితే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏఐ బోధన తప్పనిసరా?

డిజిటల్ అంతరాలను తగ్గించేందుకు, గ్రామీణ ప్రాంతాలబీ వనరులు తక్కువగా ఉన్న సామాజిక వర్గాల విద్యార్థులకు అవకాశాలను అందించేందుకు 'SOAR Initiative' ఇతోధికంగా తోడ్పడుతుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. డిజిటల్ సాధనాలను ఉపయోగించనివారు, అసలు వాటిని ఎలా ఉపయోగించాలో తెలియని విద్యార్థులు, ఉపాధ్యాయులే మన విద్యారంగంలో అత్యధికంగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అంతరాలను తగ్గించడమనే లక్ష్యం నెరవేరుతుందా? ఒక సాదృశ్యంతో ఈ విషయాన్ని మరింత వివరంగా పరిశీలిద్దాం. గత మూడు దశాబ్దాలుగా మొబైల్ ఫోన్ మన జీవితాలను అనేక రీతుల్లో అమితంగా ప్రభావితం చేస్తోంది. మన వైయక్తిక జీవితాలనే కాకుండా సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను మౌలికంగా మార్చివేసింది. అంతమాత్రాన 'మొబైల్ ఫోన్ ఎలా పనిచేస్తుంది?' అనే అంశాన్ని బాలలకు మూడవ తరగతి నుంచే బోధించి తీరాలా? మొబైల్ ఫోన్‌ను ఉపయోగించాల్సిన తీరుతెన్నులను పాఠశాల బాలలకు బోధించాలి. అయితే ఎప్పుడు? ఆ సాంకేతికతను మెరుగ్గా అర్థం చేసుకుని, ఉపయోగించుకోగల సామర్థ్యాన్ని అలవరచుకున్నప్పుడు. భద్రంగా, బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని బాలలకు పాఠశాలలు నేర్పాలి. అది సమకూర్చే విద్యా ప్రయోజనాలను బాలలు పొందగలిగేలా చూడాలి.

'పాఠశాలల్లో ఏఐ బోధన' అనే మాటను పలువురు పలు విధాలుగా ఉపయోగిస్తున్నారు. ఉద్దేశించిన అర్థాల వెనుక ఉన్న గణనీయమైన గందరగోళాన్ని ఆ మాట దాచిపెడుతోంది. 'ఏఐ అక్షరాస్యత' అని కొంత మంది అస్పష్టంగా నిర్వచిస్తుండగా మరికొంత మంది తరగతి గదుల్లో ఏఐ సాధనాలను మరింత ఎక్కువగా ఉపయోగించాలనే అర్థంలో ఆ మాటను వాడుతున్నారు. ఉపాధ్యాయుల బోధనా కౌశలాలు, ఇతర విధుల నిర్వహణా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏఐను ఉపయోగించుకోవాలనే అర్థంలో వాడుతున్నారు. వ్యక్తిగతీకరించిన అభ్యాసం (Personalised learning- ప్రతి విద్యార్థి ప్రత్యేక అవసరాలు, ఆసక్తులు, సామర్థ్యాలను తీర్చడానికి బోధనా పద్ధతులు, బోధనాంశాలను అనుకూలంగా చేసే విద్యా విధానం) గురించి ఏఐని అభివృద్ధిపరుస్తున్న నిపుణులు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యక్తిగత విద్యా పురోగతి గురించి మాట్లాడుతోంది. ఈ అయోమయ పరిస్థితిలో సమగ్ర అవగాహనతో ఏఐ సాధనాలను ఉపయోగించడాన్ని బాలలకు ఏఐని బోధించడం నుంచి తప్పనిసరిగా వేరు చేయాలి.

ప్రస్తుతం అమలుపరుస్తున్న ఏఐ పాఠ్య ప్రణాళికను నిశితంగా పరిశీలిద్దాం. ప్రాథమికోన్నత పాఠశాల ఏఐ పాఠ్య ప్రణాళిక మూడు ఏఐ సాంకేతిక విభాగాలను ప్రవేశపెట్టింది. అవి: కంప్యూటర్ విజన్, సహజ భాషా ప్రాసెసింగ్, స్టాటిస్టికల్ డేటా. ఏడవ తరగతి పాఠ్యపుస్తకం సుస్థిరాభివృద్ధికి పరిస్థితులను అనుకూలపరచడంలోను, సామాజిక అభివృద్ధి సాధనలోను ఏఐ వినూత్న పాత్ర గురించి ప్రముఖంగా ప్రస్తావించింది. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, సిస్టమ్స్ థింకింగ్ (సమస్యల పరిష్కారానికి సమగ్రమైన రీతిలో ఆలోచించడం), సిస్టమ్స్ మ్యాప్స్ (ఒక సంక్లిష్ట వ్యవస్థ భాగాలు ఎలా పరస్పరం అనుసంధానమై ఉన్నాయో వివరించే దృశ్య ప్రాతినిధ్యాలు) మొదలైన భావనలకు కూడా ప్రాధాన్యమిచ్చింది. 8వ తరగతి విద్యార్థులు 'ఏఐ ప్రాజెక్టులు', 'ఏఐ నైతికత, బాధ్యతాయుతమైన ఏఐ ఆచరణలు' గురించి నేర్చుకుంటారు. 9వ తరగతి పుస్తకం ఏఐకు అవసరమైన గణితం, జెనరేటివ్ ఏఐ గురించి చర్చించింది. 10వ తరగతి పాఠ్యపుస్తకంలో పర్యవేక్షిత, పర్యవేక్షించని అభ్యాస నమూనాలు, క్లస్టరింగ్ (సారూప్యత ద్వారా డేటాను సమూహపరచడానికి పర్యవేక్షితంకాని అభ్యాస పద్ధతి), న్యూరల్ నెట్‌వర్క్‌లు (సంక్లిష్ట నమూనాను గుర్తించేందుకు తోడ్పడే శక్తిమంతమైన సాధనాలు) మొదలైన అంశాలు ఉన్నాయి. ప్రశ్న ఏమిటంటే ఈ అంశాలన్నిటినీ పాఠశాల స్థాయి బాలలు అర్థం చేసుకోగలరా? వాటి సారాన్ని గ్రహించగలరా? సాఫ్ట్‌వేర్ వ్యవస్థలలో ఏకీకరణ ప్రక్రియ ద్వారా పొందుపరిచి ఉండే అభ్యాస నమూనాలను వారు అవగాహనతో అనుసరించగలుగుతారా? తాము నేర్చుకుంటున్న గణితం, సైన్స్‌తో వీటిని వారు ఎలా జోడించగలుగుతారు? 'సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, సామాజిక అభివృద్ధి' అనే అంశాలను బాలలు ఎలా అర్థం చేసుకుంటారు? సిస్టమ్ మ్యాప్స్‌ను వారు ఎలా ఉపయోగించగలుగుతారు? ఈ భావనలు, పద్ధతులను అర్థం చేసుకునేందుకు మానసిక పరిణతి అవసరం. మరి వాటిని బాలలకు సుబోధకం చేసేందుకు ఎటువంటి బోధనాశాస్త్ర విధానాలు అవసరమవుతాయి?సీబీఎస్ఈ ఏడవ తరగతి ఏఐ పాఠ్య ప్రణాళికలోని ఈ ప్రశ్నను పరిశీలనలోకి తీసుకోండి: 'జెండర్ సమానత్వం, మహిళల, బాలికల సాధికారతను ఏఎస్‌డీజీ (సుస్థిరాభివృద్ధి లక్ష్యం) స్పష్టంగా నిర్దేశించింది? (1) ఎస్‌డీజీ%-%3బీ (2) ఎస్‌డీజీ%-%5బీ (3) ఎస్‌డీజీ%-%8బీ (4) ఎస్‌డీజీ%-%10'. సదరు ఎస్‌డీజీ సంఖ్య ఏదనేది అంత ముఖ్యమా? అలాగే, ఏఐ ఎలా పనిచేస్తుందో విద్యార్థులు అవగాహన చేసుకోవాలి. ఈ అభ్యసన ప్రక్రియ కృత్రిమ మేధను ఉపయోగించడంపై బాలల్లో విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందించాలి. అయితే పైన ప్రస్తావించిన 'ప్రశ్న పద్ధతి' అటువంటి మేధో ప్రావీణ్యాన్ని బాలల్లో వికసింపజేస్తుందా? విజ్ఞానశాస్త్రాల బోధన ద్వారా విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని విద్యార్థులకు అలవర్చడంలో మనం పెద్దగా సఫలం కాలేదు. మరి ఏఐ అక్షరాస్యత ద్వారా విమర్శనాత్మక వివేచనను వికసింపజేయడమనేది అవాస్తవిక ఆశాభావం అవుతుంది. పాఠశాలల్లో ఏఐ బోధనకు సంబంధించిన ప్రశ్న 'అవును లేదా కాదు' అనే సమాధానం వచ్చే రీతిలో వేయవలసిన ప్రశ్న కాదు. అంతకంటే వివరణాత్మక సమాధానాన్ని చెప్పవలసిన రీతిలో ఆ ప్రశ్న ఉండి తీరాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే విద్యాపరమైన శిక్షణకు సంబంధించిన ప్రశ్నగా ఉండాలి. జ్ఞాన/ నైపుణ్యాల సముపార్జనకు దోహదం చేసే అంశాలు అన్నిటినీ సమగ్రంగా పరిగణనలోకి తీసుకునే ప్రశ్నగా ఉండాలి. అభ్యసన ప్రక్రియల్లో బాలల మానసిక సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం.ఏఐ బోధన విషయమై కొన్ని ఇతర అంశాలనూ పరిగణనలోకి తీసుకోవల్సి ఉన్నది. కృత్రిమ మేధ కేవలం 'తాత్కాలిక నవ సాంకేతికతా సంచలనమే' అని కొంతమంది వాదిస్తున్నారు. గత శతాబ్ది తుదినాళ్ల 'డాట్ కామ్ బబుల్'తో కూడా దీనికి పోలిక తెస్తున్నారు. పాఠశాలలు జ్ఞాన/ నైపుణ్యాల సముపార్జనా నెలవులు. భవిష్యత్తుకు దృఢమైన పునాదులు నిర్మాణమయ్యే ప్రదేశాలవి. కొట్టివేయలేని ఈ వాస్తవం దృష్ట్యా నవ సాంకేతికతల విజృంభణ (టెక్నలాజికల్ బూమ్) ఒత్తిడితో పాఠశాలల విధులను నిర్దేశించడం లేదా ప్రభావితం చేయడం విద్యారంగ దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు దోహదం చేయదు. సమాజానికి మేలు జరగదు. కృత్రిమ మేధ బలీయమైన ఆకర్షణ గల అధునాతన సాంకేతికత. అంతేకాదు, దాన్ని వినియోగించుకునే అలవాటు వదిలించుకోలేని వ్యసనంగా మారుతుంది.ం

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే



మొదటి పేజీ తరువాయి

ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పత్తిరైతులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు పక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# తీరం దిశగా దూసుకొస్తున్న మొంథా.. సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: మొంథా తీవ్ర తుపాను తీరం వైపు దూసుకొస్తున్న తరుణంలో దీని ప్రభావంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ఇప్పటికే ప్రారంభమైందని అధికారులు సీఎంకు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీర ప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. గతంలో వచ్చిన తుపానుల నష్టాన్ని బేరీజు వేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీరం దాటే కాకినాడ, పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. గాలులు, వర్ష తీవ్రతను ముందుగానే అంచనావేసి అందుకు తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసినట్లు సీఎస్ విజయానంద్ సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, నారాయణ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

మొదటి పేజీ తరువాయి

సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

మొదటి పేజీ తరువాయి

మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్టాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకాపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేసిన భారత రిఫైనరీలు..!




ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు విషయంలో రష్యా తీరుపై ఆగ్రహంగా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ చమురు సంస్థలపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు. తాత్కాలికంగా చమురు కొనుగోలును నిలిపివేశాయి. ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే వైఖరిని అనుసరిస్తున్నాయి. స్పాట్ మార్కెట్ల నుంచి కొనుగోళ్లతో ఆ లోటును భర్తీ చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని రిఫైనరీలకు చెందిన కీలక వ్యక్తులు మంగళవారం వెల్లడించినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది.

రష్యా సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల నుంచి అమెరికా కంపెనీలు, వ్యక్తులు చమురు కొనకుండా అక్టోబరు 22న అగ్రరాజ్యం నిషేధం విధించింది. అమెరికాయేతర సంస్థలు కొనుగోలు చేసినా, పెనాల్టీ ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపింది. ఈ రెండు సంస్థలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి ముగించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం భారత ముడి చమురు దిగుమతుల్లో మూడో వంతు రష్యా నుంచే వస్తోంది. 2025లో ఇప్పటివరకు సగటున రోజుకు 1.7 మిలియన్ బారెళ్ల (ఎంపీడీ) చమురును మనం దిగుమతి చేసుకున్నాం. ఇందులో 1.2 ఎంపీడీ ఆ రెండు సంస్థల నుంచే వచ్చింది.

ఇందులో ఎక్కువ భాగాన్ని రిలయన్స్, నయారా వంటి ప్రైవేటు సంస్థలే కొనుగోలు చేశాయి. పాశ్చాత్య దేశాల నుంచి ఆంక్షలు పెరగడంతో, ముడిచమురు కొనుగోలు కోసం మన కంపెనీలు పశ్చిమాసియా వైపు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పందించిన సంగతి తెలిసిందే. రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతులపై ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపింది. అమెరికా, బ్రిటన్, ఈయూ ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని పేర్కొంది. ఆంక్షల అమలు, నియంత్రణ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. అమెరికాకు సహకరిస్తామన్న సంకేతాలను అందించేందుకు భారత రిఫైనరీలు అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్ పెంచుకున్నట్లు వాణిజ్య, ప్రభుత్వ వర్గాల సమాచారం.

# కూకట్పల్లిలో బీటలు వాడుతున్న బిఆర్ఎస్...



- కూకట్పల్లిలో కాంగ్రెస్కు పెరుగుతున్న ఆదరణ...
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ సీనియర్ నేత ముందలపు సాయిబాబా చౌదరి...
- బండి రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో చేరిన సాయిబాబా చౌదరి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గంలో ఎంతో బలంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీకి బీటలు వారుతున్నాయి. రోజురోజుకు బి ఆర్ ఎస్ పార్టీ బలహీనపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ఉత్తేజాన్ని నింపుతున్నాయి. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడం కూడా పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా మరోవైపు పక్క నియోజకవర్గానికి చెందిన పీఏసీ చైర్మన్ షేలింగంపల్లి శాసనసభ్యులు కూకట్పల్లి నియోజకవర్గంపై దృష్టి సారించడం కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన అంశాలుగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేపీహెచ్బీ కాలనీకి చెందిన స్వచ్ఛంద సేవకులు మందలపు సాయిబాబా చౌదరి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం సాయంత్రం కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో తన మిత్ర బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీలోకి సాయిబాబా చౌదరిని సాదరంగా ఆహ్వానించారు. కూకట్పల్లి నియోజకవర్గంలో మంచి పట్టున్న నాయకుడిగా పేరుందిన సాయిబాబా చౌదరి చేరికతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరనుంది. ఎంతోకాలంగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ పార్టీకి విశిష్ట సేవలు అందించిన సాయిబాబా చౌదరి తదనంతరం రాజకీయాల పరిణామాల కారణంగా బి ఆర్ ఎస్ పార్టీలో ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో చేరి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ పిలుపుమేరకు ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో సాయిబాబా చౌదరి కాంగ్రెస్ పార్టీలో చేరడం కూకట్పల్లి నియోజకవర్గం లో చర్చ నియాంశంగా మారింది. కూకట్పల్లి నియోజకవర్గంలో రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీ బలహీనపడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం జరుగుతున్న పరిణామాలు చూస్తే అవకతమవుతుంది. అంతేకాకుండా పక్క నియోజకవర్గానికి చెందిన స్థానిక శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ కూకట్పల్లి నియోజకవర్గం పై దృష్టి సారించి ఓ సామాజిక వర్గానికి చెందిన నేతలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడం వెనుక ఆయన చేస్తున్న కృషి కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి మరిత బలాన్ని చేకూరుస్తున్నట్లు కనిపిస్తోంది. కూకట్పల్లి నియోజకవర్గంలో ఓ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తల సహాయంతో ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్న స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆ సామాజిక వర్గంలోని ప్రముఖ నేతలు ఒక్కొక్కరుగా పక్క పార్టీలోకి వలస వెళ్లడం పార్టీకి తీరని లోటుగా చెప్పుకోవచ్చు.

## అవినీతి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి - కలెక్టర్

- ఉద్యోగులు, నిజాయితీ, నిష్పక్ష పాతః ముగా , బాధ్యతాయుత భావనలతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు.

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28 తెలుగు వెలుగు ప్రతినిధి**
సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ పాల్గొని, అధికారులతో కలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి, విజిలెన్స్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూవృత్తికి విలువతెచ్చేది నైతికత అని , విధినిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత, నిజాయితీ విలువలను కాపాడడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి యొక్క బాధ్యత అని అన్నారు. పారదర్శకత తో మంచి పాలన సాధ్యమవుతుందని, సమగ్రతతో సేవలందించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని ఆమె సూచించారు. ప్రతిశాఖాధికారి తన కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో బాధ్యత, సమగ్రత విలువలను పెంపొందించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సి హెచ్ శ్రుత కీర్తి, ఎస్‌పి, రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆర్‌సీపురం యూనిట్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , సతీష్ రెడ్డి, డీఎస్పి, వివిధ శాఖల అధికారులు, ఆర్‌సీపురం యూనిట్‌కు చెందిన విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు సన్మానం





**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28 తెలుగు వెలుగు ప్రతినిధి**
బొల్లారం పారిశ్రామిక వాడలో నివసించే ఉత్తర భారతీయ మహిళలుఅత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా కార్తీక మాసంలో చట్ పూజలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సూర్య భగవాన్ ఆలయంలో జరిగిన పూజల్లో ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీస్ శాఖ తరపున ఏర్పాటుచేసిన ప్రత్యేక బందోబస్తును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి, దిననాథ్ మరియుమా అంభి మహిళా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఎస్పీని, పటాన్చెరువు డిఎస్పి ప్రభాకర్ నికలిసిఘనంగాసన్మానించారుప్రశాంతమైన వాతావరణంలో పూజలు జరుపుకునేలా సహకరించడం పై ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు లక్కన్, యువజన నాయకులు మధుకర్ రెడ్డి, సాయి, అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గవతి దేవి గీత దేవి, ఆషా, ఆర్తి, పూనమ్ మీరా, చోటిమరియు మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు

## ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ముట్టడి... బి.ఆర్.ఎస్.వి నేత అశ్వంత్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
~రాష్ట్రంలో పెండింగ్లో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించ నున్న కలెక్టరేట్ల ముట్టడిని విజయ వంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి యశ్వంత్ కుమార్ పిలుపుని చ్చారు. బకాయిలు అందక విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, అధ్యాప కులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 22 నెలలుగా బకాయిలు విడుదల చేయలేదని మండిపడ్డారు. ఈ పరిస్థి తుల్లో యాజమాన్యాలు కళాశాలలను నడపలేని స్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కళాశాలల నిరవ ధిక బంద్ పాటిస్తామని కళాశాలల యాజమాన్యాలు ప్రకటిస్తే, రూ.600 కోట్లు దసరాకు విడుదల చేస్తామని హామీ ఇచ్చి, దీపావళి వెళ్లిపోయినా ఆ నిధుల విడుదల చేయలేదన్నారు. బకా యిలు విడుదల కోసం ఈ నెల 29న కలెక్టరేట్లను ముట్టడిస్తామని తెలిపారు.

## ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్"జాతీయ సమైక్యతకు ప్రతీకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

- సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం
- సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్.




**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28 తెలుగు వెలుగు ప్రతినిధి**
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించబోయే "మేరా యువభారత్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపునిచ్చారు. కలెక్టర్ తనఛాంబర్ లోసర్దార్ ఏ150యూనిటీమార్చ్ పోస్టర్నువిడుదలచేశారు .ఈ సందర్భముగాకలెక్టర్ మాట్లాడారుదేశసమైక్యతకోసం పోరాడిన మహనీయుడు, ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ ఆశయసాధన మనందరి లక్ష్యం అని ,భారతదేశాన్ని ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ గా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడు తన వంతు సాయం చేయాలని పిలుపునిచ్చారు. దేశం ముందు , ఆ తర్వాతే ఏదైనా అనే ఆలోచనతో యువత ముందుకు రావాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్నికళాశాలల్లోఉపన్యాసాలువ్యాసరచన, రంగోలి వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, పోలీస్, విద్య, వైద్య తదితర ప్రభుత్వ శాఖలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనికోరారు. అంతకుముందుసంగారెడ్డి జిల్లాయువజన సంక్షేమశాఖకార్యాలయములో అక్టోబర్31తేదీనుండి నవంబర్ 25 వ తేదీ వరకు నిర్వహించబోయే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలపైఉమ్మడి మెదక్ జిల్లా మేరాయువభారత్ అధికారి రంజిత్ రెడ్డిమీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భముగాఆయన మాట్లాడు దేశసమైక్యతకోసం పోరాడిన మహనీయుడు, ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ ఆశయసాధన మనందరి లక్ష్యంగాఆయన 150వ జయంతని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని , ఏక్ భారత్ - ఆత్మనిర్బర్ భారత్‌సస పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారుఇందులో భాగంగా ఏక్తా ర్యాలీ (సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర , కలిసి నడుద్దాం.. విజయవంతంచేద్దాం, - ఈ ఏక్తా ర్యాలీ కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు .నిర్వహించబోయే కార్యక్రమాలు ఈనెల 31 న సర్దార్ పటేల్ విగ్రహాలకు నివాళులు, - కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా లోని ఐ. బి గెస్ట్ హౌస్ నుండి నుంచి పోతరెడ్డి చౌరస్తా, వరకు ఎక్త మార్చ్ , - కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎకతామార్చ్నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 31నుంచి నవంబర్ 25 వరకు ఈ ఎక్తా యాత్రలునిర్వహించబోతున్నామని తెలిపారు . సంగారెడ్డి లో నిర్వహించబోయే మేరా యువ భారత్ ఎక్తా ర్యాలీ లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారుఈ కార్యక్రమంలోజిల్లా యువజన మరియు క్రీడాల అధికారి కశిం బేగ్, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్లు రాజు గౌడ్, పాపయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిజెపి

- పత్యార్థులకు ఓటమి ఖాయం
- కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్, ఓయూ కాలనీ లోని ప్రతి శక్తికేంద్రంలో నిర్వహించిన మహాప్రచార పాదయాత్ర కార్యక్రమం మరియు తదనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రతి ఒక్క ఓటరు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ దేశం కోసం, దేశం ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం పోలింగ్ బూత్ లోకి వెళ్ళే ముందు ఒక్కసారి ఆలోచించి కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బి.ఆర్.ఎస్ విఫలమైన పాలన గురించి ప్రజలకు క్షుణ్ణంగా తెలుసునని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 2 ఏళ్ల పాలనను లో సెటిల్మెంట్ ప్రభుత్వం గా పేరుగాంచిందని, ఎక్కడ చూసినా దందాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు, ప్రతి ఒక్క ఓటరు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని, సంస్కరణలను , బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను పోలింగ్ బూత్ లోకి వెళ్ళే ముందు ఒక్కసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తు పై వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ,జాతీయ బీజేవైఎం నాయకులు సాయి ప్రసాద్ శక్తి కేంద్ర ఇన్చార్జి వసంత యాదవ్,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, ఎల్లేష్,సుమలత ,శివ సింగ్ ,రేవతి , లక్ష్మణ్ ముదిరాజ్ ,కిషోర్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, గణేష్ ముదిరాజ్, సంజీవ్, అమర్నాథ్ యాదవ్, వరలక్ష్మి,రాము,శ్రీనివాస్ ,నాగులు ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వాటా ఇస్తేనే టికెట్ల రేట్లు పెంపు రేవంత్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
కార్మికులకు వాటా ఇస్తేనే టిక్కెట్ల రేట్ల పెంపుకు ఆమోదం తెలియచేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సినీ కార్మికులు అంతా కలసి సీఎం రేవంత్ రెడ్డికి హైదరాబాద్‌లో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. పెంచే టికెట్ రేట్ లో 20% కార్మికులకు ఇస్తేనే ఇకపై జీవో ఇస్తామని ప్రకటించారు. టికెట్ రేట్లు పెరిగితే నిర్మాతకు డబ్బులు వస్తాయి కానీ కార్మికులకు ఏమీ రాదు..అందుకే ఇకపై టికెట్ రేట్లు పెంచే జీవో ఇవ్వాలంటే 20 శాతం కార్మికులకు ఇవ్వాలన్నారు.
అధికారంతో తన కళ్లు మూసుకుపోలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. సినీ కార్మికులకష్టాలు తెలుసన్నారు. మిమ్మల్ని పట్టించుకోనంత ఎత్తుకు తాను ఎదుగలేదని కార్మికులకు భరోసా ఇచ్చారు. మీ కష్టాలన్నీ తీరుస్తానని చెప్పలేను కానీ.. తన చేతుల్లో ఉన్నంత వరకూ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నటుడు ప్రభాకర్ రెడ్డిని రేవంత్ గుర్తు చేసుకున్నారు. సినీ కార్మికుల ఆత్మబంధువు ప్రభాకర్ రెడ్డి అని..ఆయన కార్మికుల కోసం తన సొంత స్థలం పది ఎకరాలు ఇచ్చారన్నారు.
సినీ కార్మికుల అభినందన సభలో.. టిక్కెట్ రేట్ల ప్రస్తావన తీసుకు రావడం.. కార్మికులకు ఇరవై శాతం వాటా ఇవ్వాలనడం సంచలనంగా మారింది. ఈ ప్రతిపాదన ఎలా కార్యరూపంలోకి వస్తుందో చెప్పడం కష్టమని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవలి కాలంలో ప్రభుత్వం కొన్ని సినిమాలకు.. రేట్లు పెంచుతూ జీవో ఇచ్చినా న్యాయస్థానాల్లో నిలబడలేదు. అయితే ఇలా కార్మికులకు ఇరవై శాతం వాటా ఇస్తే రేట్లు పెంచుకునే చాన్స్ ఇస్తామని చట్టం చేస్తే సమస్యలు ఉండవు.

## పాపిరెడ్డి నగర్ లో విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం...

- సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పాపి రెడ్డి నగర్ బస్తీ లో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపడమే తన ధ్యేయం అని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. విద్యుత్ కోతలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంచె నిర్మాణాలు ఏర్పాట్లు ఇతర సమస్యలను అధిగమించేందుకుగాను విద్యుత్ ఏ.ఈ పీరు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తి బాట కార్యక్రమంలో మంగళవారం ఉదయం పాపిరెడ్డి నగర్ బస్తీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి వారితో కలిసి బస్తీలో సమస్యలను వారికి వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఏ.ఈ హామీనిచ్చారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులకు సూచించారు. అదే విధంగా విద్యుత్ అధికారులు స్పెషల్ డ్రైవ్ పేరుతో సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావడం పట్ల బస్తి వాసుల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహా దారుడు మరేళ్ల శ్రీనివాస్, అర్.తిరుపతిరెడ్డి, ప్రభాకర్. లత. కె యాదగిరి. శరత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వీరాచారి రాజు వెంకటేష్ శ్రీనివాస్ మేస్త్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్లైన్ లో డ్రైనేజీ కలవకుండా చూడండి ఎమ్మెల్యే గాంధీ

**– పగిలిపోయిన పైప్లైన్ మరమ్మత్తులకు వెంటనే చేపట్టాలి**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లోని హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి (HMWS&SB) సర్కిల్ -4 ఆఫీస్ లో ఎండి కే.అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ సమక్షంలో త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ లో డ్రైనేజి సమస్య దాదాపుగా పరిష్కరించామని, కొన్ని కాలనీల్లో, బస్తీల్లో అరకొరగా డ్రైనేజీ సమస్య ఉందని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పైపులు పగిలిపోయినా, ఇతర సమస్యలు తలెత్తినా వాటిని సకాలంలో మరమ్మత్తు చేయాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను సరిగ్గా డిజైన్ చేయడం, సరైన వాలు పైపుల వ్యాసం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే డ్రైనేజీ పైప్లైన్ త్రాగునీటి పైప్లైన్ లో కలవకుండా క్రమ పద్ధతిగా వేసినట్లయితే నీటి కాలుష్య సమస్యలు తగ్గుతాయాన్ని అన్నారు.
ఈ కార్యక్రమంలో HMWS&SB డైరెక్టర్ ఆపరేషన్స్ పీవీ శ్రీధర్, సీజీఎం నారాయణ, జీఎం కృష్ణ, జీఎం హరిశంకర్, జీఎం శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీద్ పటేల్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్ మరియు తదితర డివిజన్ల డిజీఎం లు, మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి సంక్షేమ సంఘాలు దృష్టి సారించాలి...


**– జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**




**తెలుగు వెలుగు ప్రతినిధి ప్రతినిధి కూకట్పల్లి**
సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఏ.వి.వి.పురం కాలనీ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన సంక్షేమ సంఘం జనసేన నాయకులను ప్రేమ కుమార్ అభినందనలు తెలియజేశారు.
సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జనసేన పార్టీకి చెందిన పెద్దింటి సింహాద్రి, జనరల్ సెక్రటరీ గా కలమట వెంకటరావు ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.
ఈ సందర్భంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఈ విజయం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదనీ ప్రజల విశ్వాసానికి ప్రతీకనీ ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయడం ద్వారా మాత్రమే మనం నిజమైన ప్రజా సేవకులమవుతాం అని తెలిపారు. అనంతరం విజయం సాధించిన నేతలకు శాలువాలతో సన్మానిస్తూ భవిష్యత్తులో మరింత బలంగా ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు జనసేన నాయకులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆల్విన్ కాలనీ సాయి నగర్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం... ఆపై సెల్ టవర్ ఏర్పాటు...

**– చోద్యం చూస్తున్న అధికారులు...**
**– చర్యలు తీసుకోవాలని సంక్షేమ సంఘాల ప్రతినిధుల ఫిర్యాదు...**





ADITYA NAGAR COLONY WELFARE ASSOCIATION
Regd.no.913/2017
#4-32-775/24, Plot No.51, Aditya Nagar Colony, Allwyn Colony, Kukatpally, Hyderabad - 500 072. Telangana State.

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లోని సాయి నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం ఏర్పాటు చేయడమే కాకుండా దానిపై సెల్ టవర్ ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆల్విన్ కాలనీలోని సాయి నగర్ ప్లాట్ నెంబర్ 71 ఇంటి నెంబర్ 4-6- 137/డబ్ల్యూ లో సదరు నిర్మాణదారుడు ఎలాంటి సెట్ బ్యాగ్ లేకుండా నాలుగు అంతస్తుల బహుళ అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మించాడు. అంతేకాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణంపై ఎయిర్ టెల్ టవర్ ను నిర్మించడంతో చుట్టుపక్కల ప్రాంతాలవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ టవర్ ఏర్పాటు చేయడం వల్ల పరిసర ప్రాంత వాసులైన చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు పలు రకాల అనారోగ్య పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా భవనం పై ఏర్పాటు చేసిన ఎయిర్టెల్ టవర్ ను వెంటనే తొలగించాలని కోరుతూ పరిసర ప్రాంతాలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు మున్సిపల్ అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన బహుళ అంతస్తుల భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.
110

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో అలరించిన ఫ్రెషర్స్ డే డ్రీమొర - 2025



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 28**
స్థానిక సీతారాంపూర్ లోని శుభం గార్డెన్ లో మంగళవారం నాడు ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ , పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే డ్రీమోరా-2025 పేరిట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జాస్తి రవి కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రవికుమార్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని విద్యార్థి దశలోనే నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కఠోర శ్రమతో గమ్యం వైపు అభివృద్ధి చెందేలా ప్రణాళిక రచించుకోవాలని తెలిపారు. గురువు లేని విద్య గుడ్డిదని అంతర్జాలంలో అనంతమైన విషయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ తరగతి గదిలో అధ్యాపకుల నుంచి పొందిన విద్య ఎంతో విలువైనదని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించుటకు ఆల్ఫోర్స్ కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కావాలని వేచి ఉండకుండా, ప్రైవేట్ రంగంలో అంది వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు. అలాగే క్రియాశీలక విద్యా నైపుణ్యాభివృద్ధికి కళాశాలలో ఏర్పాటుచేసిన క్లబ్స్ ఎలా దోహద పడుతున్నాయో వివరించారు.
విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్సులతో, వివిధ రకాల పాటలతో విద్యార్థుల సంబరాలు ఆహుతుల్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపల్ అధ్యాపకులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.


# నిరుపేద కుటుంబాలను నడ్డి విరుస్తున్న ఎలక్ట్రిసిటీ లైన్మెన్





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 28**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నిరుపేద కుటుంబమైన ఆనివార్య కారణాల వల్ల ఇంటి యజమాని ఇబ్బందులకు గురికావడంతో కరెంట్ బిల్లు కట్టలేని పరిస్థితిలో వెంకటస్వామి అనే కన్స్యూమర్ ఎలక్ట్రిసిటీ మీటర్ నెంబర్ 6002 నరేష్ లైన్మెన్ వచ్చి కరెంటు కట్ చేస్తాం అనడంతో మరి అప్పు చేసి కరెంట్ బిల్లు కడతానని చెప్పి 11500 బిల్లు బకాయి ఉండగా కరెంటు ఆఫీస్ కి పోయి బిల్లు కడదామనే సరికి ఆఫీసు బంద్ ఉన్నది లైన్మెన్ నరేష్ నాకు ఇవ్వండి నేను కడతాను రేపు పొద్దున అని చెప్పడంతో కన్స్యూమర్ లైన్ మెన్ నరేష్ 7500 రూపాయలు ఫోన్ పే ద్వారా నగదు 2000 రూపాయలు తేదీ జూలై 31 2025 రోజున ఇవ్వడం జరిగింది కానీ నరేష్ మాత్రం ఆఫీసులో కరెంటు బకాయి ఒక వెయ్యి రూపాయలు మాత్రమే కట్టడం జరిగినది కొన్ని రోజుల తర్వాత ఎలక్ట్రిసి అధికారులు వచ్చి మీ బిల్లు అధికంగా ఉన్నది కరెంటు కట్ చేస్తానని అనడంతో భయాందోళనకు గురై న కన్స్యూమర్ మీడియాకు సమాచారం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా మా డబ్బులు కరెంట్ బిల్లు కట్టాలని కోరుకుంటున్నాను అని కన్స్యూమర్ అన్నారు

# ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్గా డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డి నియామకం



ABSTRACT
Health, Medical & Family Welfare Department - Dr.P.Harish Chandra Reddy, Superintendent, Government General Hospital, Mancherial kept as In-charge to the post of Superintendent, MGM Hospital, Warangal with immediate effect - Orders - Issued.
HEALTH, MEDICAL & FAMILY WELFARE (VC.2) DEPARTMENT
G.O.Rt.No.506, Dated: 28/10/2025
Read the following:-
1. From the Director of Medical Education, Hyderabad letter Rc.No.Spl/DME/2025, dated 26.09.2025.
2. From the Director of Medical Education, Hyderabad letter Rc.No.Spl/Peshi/DME/2025, dated 27.09.2025.
3. Order No.34/Peshi/2025, dated 23.01.2025 of the District Collector, Warangal.
****
ORDER:
1. In the circumstances reported by the Director of Medical Education, Hyderabad in the references 1st & 2nd read above, after careful examination of the matter, Government hereby place Dr.P.Harish Chandra Reddy, Superintendent, Government General Hospital, Mancherial, as In-charge to the post of Superintendent, MGM Hospital, Warangal until further orders, duly relieving Dr.K.Kishore Kumar, Professor of Orthopedics, MGM Hospital, Warangal from FAC of the post of Superintendent, MGM Hospital, Warangal.
2. The Director of Medical Education, Hyderabad shall make necessary Incharge arrangements for the post of Superintendent, Government General Hospital, Mancherial and take further necessary action.
3. Dr.P.Harish Chandra Reddy, Superintendent, Government General Hospital, Mancherial shall draw salary from his original place of posting at Government General Hospital, Mancherial.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
Dr. CHRISTINA Z. CHONGTHU
SECRETARY TO GOVERNMENT
To
The Director of Medical Education, Hyderabad.
Individual through the Director of Medical Education, Hyderabad.
Copy to:
The OSD to Minister (HM&FW).
The PS to Secretary to Government, HM&FW.
The Health, Medical & Family Welfare (A) Department.
SF/SC.
// FORWARDED:: BY ORDER //
SECTION OFFICER

**తెలుగు వెలుగు వరంగల్**
ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్గా డాక్టర్ పి. హరీశ్ చంద్రా రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంచిర్యాల ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్గా పనిచేస్తున్న హరీశ్ చంద్రా రెడ్డిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్గా ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత సూపరింటెండెంట్ డాక్టర్ కె. కిషోర్ కుమార్ను ఆ బాధ్యతల నుంచి విముక్తి కల్పించింది.

# బీసీ హాస్టల్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**తెలుగు వెలుగు పరకాల**


పరకాల పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో భోజనం చేసి, వారితో ఆటలు ఆడి స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పారు. విద్యార్థులు క్రీడా రంగంలో ముందుండాలని, చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కళ్యాణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మక్క జొన్న సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**తెలుగు వెలుగు జుక్కల్ ప్రతినిధి అక్టోబర్ 28 :**


పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో మక్క జొన్న సోయా కొనుగోలు కేంద్రాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు.అదేవిధంగా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో అంచనా విలువ రూ.33 లక్షలతో మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మైనారిటీ ముఖ్యనేతలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష సమావేశం..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28:**


హైదరాబాదులోని గోల్కొండ హోటల్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ కాంగ్రెస్ మైనారిటీ ముఖ్యనేతలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్ వివేక్ ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు, కార్పొరేషన్ చైర్మన్లు ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ.

# మల్యాల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తెలుగు వెలుగు / మల్యాల అక్టోబర్28**
మల్యాల మండలములో నుకపల్లి ప్యాక్స్ ఆధ్వర్యములో మద్దుట్ల గుర్రెగుండం ఓబులాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు, ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మ రెడ్డి,మ్యక లక్ష్మన్,మిలట్రీ శ్రీను, బోయినపల్లి అరుణ్ రావు,వోలి మహమ్మద్ ,ఎక్స్ ఎంపీపీ రవి, కోరే రెడ్డి, చెటుపల్లి నరేష్,భూమన్న, మహిపాల్ రావు,శేఖర్ గౌడ్,నరసింహ రెడ్డి,పొన్నం మల్లేశం గౌడ్,రాజారెడ్డి,బండి రవి గౌడ్,గుగ్గిళ్ళ తిరుపతి బత్తిని మనోజ్ క్రాంతి గౌడ్ , యల్ల స్వామి రెడ్డి , పాక్స్ కార్యదర్శి అనిల్ , బండి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# వరంగల్‌లో 'జాగృతి జనం బాట'కు సిద్ధమైన తెలంగాణ జాగృతి

- నవంబర్ 8, 9 తేదీల్లో భారీ స్థాయిలో కార్యక్రమం

**తెలుగు వెలుగు హనుమకొండ**
తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నవంబర్ 8, 9 తేదీల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో "జాగృతి జనం బాట" కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీశైలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మారేపల్లి మాధవి మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యం కలిగిన కిలా వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయాలను జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత సందర్శించనున్నారని తెలిపారు. ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని మేధావులు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు, కుల ప్రజా సంఘాల నేతలతో సమావేశాలు జరిపి, వారిని జాగృతి జనబాటలో భాగస్వాములుగా చేసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. "సామాజిక తెలంగాణ సాధన దిశగా ౦ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏ దిశగా సాగాలి?" అనే అంశంపై కవితక్కతో చర్చలు జరగనున్నాయని పేర్కొన్నారు. జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదీ అమలు చేయలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. ముఖ్యంగా బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయడంలో



కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ, "ఎక్కడైతే పౌర సమాజం అన్యాయానికి గురవుతుందో అక్కడ కమ్యూనిస్టులు పుడతారుబీ అలా తెలంగాణలో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడటానికే జాగృతి ఆవిర్భవించింది" అని అన్నారు. నవంబర్ 8, 9 తేదీల్లో హనుమకొండ-వరంగల్ ప్రాంతాల్లో జరగనున్న ఈ జాగృతి జనం బాటలో అన్ని సబ్బండ వర్గాల ప్రజలు మమేకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జాగృతి జనం బాట వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూతాడి కుమారస్వామి, ఓని సదానంద తదితరులు పాల్గొన్నారు.

# కంది పైనే ఆశలు

- వర్షాలతో దెబ్బతిన్న పంటలు
- తీవ్రంగా నష్టపోతున్న రైతాంగం

**తెలుగు వెలుగు అక్టోబర్ 28 ప్రవీణ్ రిపోర్టర్**




భారీ వర్షాల వల్ల ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో పంటలు దెబ్బతిన్నాయి ఖరీఫ్ సీజన్లో రైతులు ఎంతో ఆశగా ఎదురు చూసిన పెసర మినుము వర్షార్పణం దాంతోపాటు ఎంతో ఆశ పెట్టుకున్న పత్తి పంట చేతికి వచ్చిన టైం లో భారీ వర్షాలు వల్ల పత్తి పంట కూడా పూర్తిగా నష్టపోయింది తదితర పంటల్లో నష్టం వాటిల్లిన రైతులు కంది పంటతో ఖాతా పూత దశలో సంరక్షణ చర్యలు చేపట్టడంతో సరైనటువంటి దిగుబడిని సాధించవచ్చు అని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు కంది పంట ఒకటి రెండు నెలల్లో చేతికి వచ్చే అవకాశం ఉండటంతో ఎకరానికి ఎనిమిది నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కంది పంటకు మద్దతు ధర పెరగడంతో పాటు కంది పంటను కత పుత దశలో సరైనటువంటి సమయంలో మందులు పిచికారి చేసి దిగుబడిన సాధించవచ్చు అని వ్యవసాయ అధికారులు రైతులు తెలియజేస్తున్నారు పురుగులు తెగుళ్లు వచ్చే సమయం కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## ప్రభుత్వ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ విభాగం రోగులకు అందుబాటులో కి తేవాలి ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర.

**తెలుగు వెలుగు./అక్టోబర్ 28. కే యాదయ్య**




సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో కొత్తగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగం భవనం వెంటనే రోగులకు అందుబాటులో కి తెచ్చి నాణ్యమైన సేవలు అందించించాలని ఫోరమ్ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో సమస్య ల ను తెలుసు కోవడానికి ఆసుపత్రి ని సందర్శించిన ఫోరమ్ బృందం సభ్యులతో మాట్లాడుతూ. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసర విభాగం రేకుల షెడ్డులో నడుస్తుందని. బెడ్ లు అనేకం ఇరిగి పోయి పాడై పోయాయాని అనేక బెడ్ ల పై బెడ్ షీట్ లు లేకుండా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని.ఆసుపత్రి లో మరుగుదొడ్లు కూడా దుర్వసన తో. అపరిశుభ్రంగా ఉన్నాయని. రోగులకు మెనూ ప్రకారం ఆహారం, భోజనం అందటం లేదని. కనీసం మంచి నీటి సౌకర్యం కూడా ఆసుపత్రి లో లేదని రోగులు త్రాగు నీరు డబ్బులు చెల్లించి కొనుక్కుంటున్నారని. జిల్లా కు చెందిన మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గా ఆసుపత్రి లో సమస్య లు ఉండటం జిల్లా కు అవమాన కారం అని అన్నారు.

# నూతన ఎంపీడీవో కు సన్మానం చేసిన సిబ్బంది

**తెలుగు వెలుగు అక్టోబర్ 28 అఖిల్**



న్యాల్కల్ మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు సోమవారం స్వీకరించిన శగుప్త ఇఫత్ ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసిన అనంతరం శుభకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది డి సౌజన్య ఎంపీ ఓ రమాకాంత్ జూనియర్ అసిస్టెంట్ మోయిస్ జూనియర్ అసిస్టెంట్ ఈరన్న ధనరాజ్ రేణుక ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో ఆన్లైన్లో కామర్స్ వేబినార్.

**గంభీరావుపేట అక్టోబర్ 28 తెలుగు వెలుగు**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజు ఎన్ఎస్ డిఎల్ సౌజన్యంతో, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన, ను ఆన్లైన్లో ముఖ్యవక్తులుగా రీతు బాల మేడం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సెబి మరియు డి మార్ట్ లో ఎకౌంటు, సోషల్ మీడియాలో జరుగుతున్నటువంటి మోసాలు, షేర్ మార్కెట్ పై అవగాహన, మరియు ఇన్వెస్ట్మెంట్ గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.
ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్ , అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'వైజ్ఞానిక ప్రదర్శనకు సిద్ధం కావాలి'

**తెలుగు వెలుగు/అక్టోబర్ 28.**



నవంబర్లో జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులు సిద్ధం చేయాలని జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నవంబర్ రెండవ వారంలో ఖేడ్ పట్టణంలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుందని చెప్పారు. మంచి నమూనాలు తయారు చేసేలా చూడాలని సైన్స్ అధికారులకు సూచించారు

# ముగ్గురు పిల్లల ఎత్తివేత నిర్ణయంపై శ్రీనివాసరెడ్డి హర్షం

**తెలుగు వెలుగు అక్టోబర్ 28 ప్రవీణ్ రిపోర్టర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజుల క్రితం క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థలలో ఇద్దరు పిల్లలు నిబంధన ను తొలగిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల స్వాగతిస్తున్నామని బొప్పనపల్లె కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు స్థానిక సంస్థలలో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులుగా ప్రకటించడం వల్ల ఎంతోమంది రాజకీయాలకు దూరమయ్యారు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం పట్ల ముగ్గురు పిల్లలు ఉన్న పోటీ చేసే అవకాశం రావడం తో ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు

## గౌడ సంఘ భవన అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన : జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**తెలుగు వెలుగు మండలం అక్టోబర్ 28**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామ గౌడ సంఘ భవన అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను వైస్ ఎంపీపీ సుందర్ గౌడ్ ఆధ్వర్యంలోని గౌడ సంఘ నాయకులు సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న గౌడ సంఘ భవన అభివృద్ధి గురించి ఐదు లక్షల నిధులు బిల్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంజూరు చేయించారని నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ కు గౌడ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

# మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి పరమపదించారు తన్నీరు సత్యనారాయణ

**తెలుగు వెలుగు అక్టోబర్ 28 అఖిల్**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన బావ తన్నీరు సత్యనారాయణ పార్థివ దేహాన్ని పుష్పాంజలి గాటించి ఘన నివాళులు అర్పించారు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మనో ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ మాజీ ఎస్సీ కార్పొరేటర్ చైర్మన్ వై నరోత్తం పార్థిక దేహాన్ని పుష్పాంజలి గాటించి నివాళులు అర్పించారు బిఆర్ఎస్ సీనియర్ లీడర్ మొహమ్మద్ ఇమ్రాన్ బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు, మొగుడంపల్లి , షికారి గోపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేశం , జహీరాబాద్ నుండి హరీష్ రావు నివాసానికి చేరుకొని ఘన నివాళులు అర్పించారు టిఆర్ఎస్ వర్కింగ్రెసిడెంట్ కేటీఆర్, మరియు, రాష్ట్రవ్యాప్తంగా మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు వేలాది అభిమానులు అంతక్రియలో పాల్గొన్నారు

# గ్రామీణ విద్యార్థుల ఐఐటీ మద్రాస్ విజయంతో వరంగల్ గర్విస్తోంది



**తెలుగు వెలుగు వరంగల్**
జిల్లాలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మంద తరుణ్, ముత్యాల సాత్విక ప్రతిష్టాత్మకమైన ఐఐటీ మద్రాస్‌లో నిర్వహించిన డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 8 వారాల ప్రమాణపత్ర (సర్టిఫికేట్) కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కోర్సుకు పాఠశాల స్పోక్ టీచర్ పూస కిషోర్ గైడ్‌గా వ్యవహరించారు. ఈ కోర్సు ఐఐటీ మద్రాస్ సెంటర్ ఫర్ అవుట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్ (కోడ్) ఆధ్వర్యంలో, స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా 2025 ఆగస్టు నెలలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా కోడ్ చైర్మన్ ప్రొఫెసర్ ఆండ్రూ థాంగరాజ్ విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి సర్టిఫికేట్లు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సరైన అవకాశాలు లభిస్తే దేశ స్థాయిలో సత్తా చాటగలరని ఈ విజయం మరోసారి రుజువు చేసింది. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు విద్యార్థుల విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సాఫల్యం ఇతర యువ విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్లో ఘనంగా గార్మి ఉత్సవాలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని దర్గా వద్ద తన స్థానిక నాయకులు ఖాజా అద్వర్యంలో నిర్వహించిన గార్వి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**తెలుగు వెలుగు/అక్టోబర్ 28. కిట్టు రిపోర్టర్.**




పుల్కల్ మండలం ముదిమాణిక్యం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి శంకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న తీరును, అలాగే పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, ప్రతి అంశంలో చదవడం, రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు.

## విరహత్ ఆలీ పై అసత్య ప్రచారం ఆపండి.

- జర్నలిస్టుల పక్షపాతిపై విమర్శలు తగదు.
- టీయూడబ్ల్యూజే -ఐజేయూ రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్.

జర్నలిస్టుల సంక్షేమమే తన ఊపిరిగా బతుకుతున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ మీద కొందరు కావాలని విమర్శలు చేస్తున్నారని, అది మంచి పద్ధతి కాదని, అనవసర విమర్శలు మానుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర మాఫిసిల్ కమిటీ కన్వీనర్ పేపర్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ ఎన్నికల సందర్భంగా మాట్లాడిన అంశాలు, పరుశ పదాజాలం లేకున్నా కావాలని కొందరు పనిగట్టుకొని లేనిపోని వాటిపై విమర్శలు చేయటం సరి కాదన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఆ సందర్భంగా మాట్లాడే మాటలపై రాద్ధాంతం తగదన్నారు.ఎంతో మంది జర్నలిస్టులకు అండగా ఉండి, గత దశబ్దాల కాలంగా కలం యోధుల కొరకు పోరాడుతుంటే కొంత మంది పనికట్టుకొని అసత్య ప్రచారం చేయటం తగదని, ఇప్పటికైనా అలాంటి ప్రచారం మానుకోవాలన్నారు.విరహత్ ఆలీకి జర్నలిస్టులు అండగా ఉన్నారని వారు అన్నారు.జర్నలిస్టుల ఉద్యమంతో పాటు అనేక ప్రజా ఉద్యమాలతో ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం అక్టోబరు 29 2025

# గెలుపు బాటలో వెలిచాల ప్యానల్..

- అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారంలో దుసుకుపోతున్న నిర్మల భరోసా ప్యానల్
- అర్బన్ బ్యాంక్ అభివృద్ధిలో జగపతిరావుది ప్రత్యేక ముద్ర
- ప్రతి చోటా జగపతిరావు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తున్న ఓటర్లు
- డైనమిక్ లీడర్ అంటూ ప్రశంసలు..
- తండ్రి బాటలో తనయుడు రాజేందర్ రావు..
- అర్బన్ బ్యాంకు సభ్యుల నుంచి అనూహ్య మద్దతు..
- జగిత్యాల లో విస్తృత ప్రచారం..

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**

కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్యానెల్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. ఘనవిజయం సాధించే దిశగా రోజురోజుకు బ్యాంకు సభ్యుల నుంచి అనుహ్య మద్దతు లభిస్తోంది. వెలిచాల మద్దతిస్తున్న ప్యానల్ గెలుపుతోనే అర్బన్ బ్యాంకు మహర్దశ లభిస్తుందని సంఘీభావం ప్రకటిస్తున్నారు. ప్యానల్ అభ్యర్థులకు కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు స్వయంగా ఒక ప్యానెల్ ను ఏర్పాటు చేశారు. నీతిమంతంగా నిజాయితీగా అర్బన్ బ్యాంకు అభివృద్ధికి పాటుపడాలనే పట్టుదలతో తన వంతుగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రత్యేకంగా జగిత్యాల ప్రాంతంలో రాజేందర్ రావు తండ్రి వెలిచాల జగపతిరావు పేరు తెలియని వారు లేరు. కరీంనగర్ రత్నం బ్యాంకు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. బ్యాంక్ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు. నిజాయితీగా నీతిమంతంగా సేవలందించేలా తన ప్యానెల్ ను నాలుగు సార్లు గెలిపించుకున్నారు. గతంలో 1972 నుంచి 1977 వరకు జగిత్యాల ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేశారు. జగపతిరావు ఈ ప్రాంతం అభివృద్ధికి విశేష కృషి చేశారు. నాడు తాగునీటి కోసం అష్ట కష్టాలు పడుతున్న ప్రజానీకానికి అండగా నిలిచారు. జగిత్యాల నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్తు వెలుగులు అందించిన ఘనత జగపతిరావు గారిదే. ఇండ్లలో దీపాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న పేద ప్రజల ఇండ్లలో కరెంటు వెలుగులు నింపారు.

**తండ్రి బాటలో తనయుడు..**

అంతేకాకుండా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకొని కుల మతాలకతీతంగా వెలిచాల జగపతిరావు నాయకుడిగా, ప్రజల మనిషిగా.. ప్రజల ఆత్మబంధువుగా ముందుండి రాజకీయాలను నడిపించారు. అప్పటి పాలకులను మెప్పించి ఒప్పించి తన ప్రజల కోసం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మంజూరు చేయించారు. అదేవిధంగా నాడు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఆవిర్భావంలో జగపతిరావు చేసిన కృషి నేడు సత్ఫలితాలను ఇస్తున్నది. బ్యాంక్ అభివృద్ధిలోనూ ప్రత్యేక కృషి ఉంది. నాలుగు సార్లు సొంతంగా ప్యానల్ ను ఏర్పాటు చేసి గెలిపించుకున్న ఘనత జగపతిరావుకి దక్కుతుంది. అదే ఒరవడితో ఆయన కుమారుడు వెలిచాల రాజేందర్ రావు తనదైన శైలిలో అన్ని వర్గాల వారితో మమేకమవు తున్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అండగా ఉంటున్నారు. వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్ష పదవ రేసులోనూ ముందంజలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలు పుష్కరకాలం తర్వాత జరుగుతున్నాయి. దీంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వెలిచాల రాజేందర్ రావ్ ప్రత్యేకంగా ఒక ప్యానల్ ఏర్పాటు చేశారు. నీతిమంతంగా నిజాయితీగా అంకితభావం పట్టుదల సామాజిక చేసే వారిని ఒక ప్యానెల్ గా ఏర్పాటు చేశారు. తన తండ్రి



జగపతిరావు బాటలో రాజేంద్రరావు నడుస్తున్నారు.

**జగిత్యాలలో విస్తృత ప్రచారం..**

ఈ నేపథ్యంలో...కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంతో పాటు రోటరీ పార్క్, శ్రీ కాసుగంటి నారాయణరావు కళాశాల మైదానం, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాల్లోని వాకర్స్ అసోసియేషన్ బృందాలను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేకంగా కలిశారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్యానల్ అభ్యర్థుల వ్యక్తిత్వం చూసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో అవినీతి ఆరోపణలు ప్రత్యారోపణలు పనులు చేసుకున్న వారే మళ్లీ ఓటర్ల ముందుకు వచ్చి ఓట్లు అడగడం వింతగా ఉందని వారికి వివరించారు. తాము మంచి ప్యానెల్ ఏర్పాటు చేశామని వారిని ఆదరించాలని రాజేందర్ కోరారు. నీతిమంతమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

## రైతులు వరి ధాన్యం రోడ్లపై ఆరబెట్టొద్దు

## పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్

**తెలుగు వెలుగు అక్టోబర్ 28**



రైతులు తాను పండించిన వరి పంట ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టదని జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు మండలంలో వరి కోతల ప్రారంభమైన నేపథ్యంలో రైతులు తాను పండించిన వరి ధాన్యాన్ని రోడ్లపై కుప్పలు పోయడం ఆరబెట్టడం ద్విచక్ర వాహనదారులతోపాటు ఇతర వాహనదారులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని రోడ్డు ప్రమాదంలో జరిగే అవకాశం ఉన్నది కనుక రోడ్డు ప్రమాదాల దృష్టిలో ఉంచుకొని రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై కుప్పలు పోయడం గాని ఆరబెట్టడం కానీ చేయవద్దని రైతులకు సూచించారు అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు పోలీసులు ఉన్నారు

## లంబాడి ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

- నవంబర్ 03 న ఛలో ఏటూరు నాగారం
- మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్

**తెలుగు వెలుగు/ఏటూరునాగారం**



లంబాడీ ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి నవంబర్ 03 న ఛలో ఏటూరు నాగారం జోడా యాత్ర భాగంగా మంగళవారం కాల్వపల్లి పడిగాపూర్ గోనెపల్లి వెంగళాపూర్ ముత్తాపూర్ తప్పమంచ ప్రాజెక్టునగర్ ఇప్పలగడ్డ తుడుందెబ్బ గ్రామాలలో తిరిగి ప్రజల్ని చైతన్యవంతులను చేశారు. మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ ప్రసంగిస్తూ ఆదివాసీ జాతి కొరకు మనము సైతం ఆదివాసీ జాతి మనుగడ , అస్తిత్వం, రిజర్వేషన్ మరియు ఉద్యోగాల కొరకు జరిగే మలిదశ పోరాటం " లంబాడీలను ఎస్టి జాబితా నుండి తిలగించాలి " అనే ప్రధాన డిమాండ్ తో తెలంగాణ రాష్ట్రం లో ఉద్యమాలు నడుస్తున్నవి, భద్రాచలం లో " ధర్మ యుద్ధం "మానుకోటలో " నిరుద్యోగ మార్చ్ " నవంబర్ 03 ఏటూరునాగారం మహాధర్నా,ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందుకు మనము సైతం జాతి కొరకు నవంబర్ 03//2025 ఏటూరునాగారం లో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి మన వంతుగా ప్రజలను చైతన్యం చేస్తూ గ్రామానికి 100 మంది వచ్చే విధంగా కృషి చేస్తూ,ఈ న్యాయ పోరాటం లో మన వంతు భాధ్యత వహించాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సగలం లవకుమార్ తోలం కృష్ణ సారయ్య సిద్ధబోయిన నరసింగరావు సాయికిరణ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా కోరుట్ల అక్టోబర్ 28**



మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మంగళవారం మృతి చెందగా వారి పార్థివదేహానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మాజీమంత్రి కేటీఆర్ లతో కలిసి పూలమాలవేసి గణ నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

## గుండె ఆపరేషన్ కోసం రక్తదానం చేసి ఆదుకున్న న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి.

- ఓ నెగటివ్ రక్తాన్ని 67 సార్లు దానం చేసిన బేతి మహేందర్ రెడ్డి.
- రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి.
- బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు.

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**

ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 67 సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేయడం జరిగిందని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య (70 ఏళ్లు) అనే వ్యక్తి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో తీవ్రమైన గుండె నొప్పితో భాదపడుతూ చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 67 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్య%శ%గా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా బేతి




మహేందర్ రెడ్డి కోరారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

## ఆత్మకూరు పోలీస్ సేవలు అభినందనీయం

- ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కేశవమూర్తి

**తెలుగు వెలుగు/ఆత్మకూర్**




శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో రాములవారి బంగారు ఆభరణాల ను దొంగలించిన దొంగలను పట్టుకొని తిరిగి అందజేసిన పోలీసులు సేవలు అభినందనీయమని ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కేశవమూర్తి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గూడెంపాడు గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఇటీవల చోరీకి పాల్పడ్డ నిందితులను పట్టుకొని వారి నుంచి బంగారు ఆభరణాలను దిక్కరిచేసి దేవాలయం కు అందించిన సీఐ ఆర్ సంతోష్, ఎస్సై తిరుపతి, ఎస్సై సతీష్, కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ కందికొండ రఘుపతి, వైస్ చైర్మన్ పోరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు శిథిరాల శ్రీనివాస్ రెడ్డి, జనగాం సాంబయ్య గౌడ్ పోలీసులను ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కేశవమూర్తి శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం పాల్గొన్నారు.

## ఎం జె పి పెద్దాపూర్ బాలికల పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్

**తెలుగు వెలుగు/ఆత్మకూరు**

మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వైస్ ప్రిన్సిపాల్ చంద్రకళ ను పాఠశాలకు సంబంధించిన పలు విషయాలు అనగా విద్యార్థుల సంఖ్య,విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత మొదలగు విషయాలు అడిగి తెలుసుకున్నారు మరియు **D.W.** కవితా రాణి ని రైస్ రూమ్, వంట సరుకులు గదిని పరిశీలించి పలు విషయాలు అడిగారు.వంటగది, భోజన శాల మొదలగు వాటిని పరిశీలించారు. తదుపరి క్లాస్ రూమ్ లకు వెళ్ళి విద్యార్థులతో ముచ్చటించారు. ముఖ్యంగా ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు.ఈ తనిఖీలో భాగంగా హన్మకొండ డి సి ఓ వెంకట ప్రసాద్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మరియు ఆర్ సి ఓ రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.







# లైంగిక వేధింపుల్లో హెచ్ఎం, సిబ్బంది పాత్రపై విచారణ కొనసాగుతోంది

- అవసమైతే వారిపైనా పోక్సో కేసు నమోదు చేయాలి
- ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సీరియస్ గా ఉన్నారు
- ప్రాథమిక విచారణ ఆధారంగా చర్యలు తీసుకుంటున్నారు
- పిల్లల భవిష్యత్తుతో ముడి పడి ఉన్న సమస్య
- దయచేసి మీడియా సంయమనం పాటించాలి
- ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి
- వంగరలో గురుకుల విద్యార్థి ఆత్మహత్య దారుణం
- బీఆర్ఎస్ పాలన తరహాలోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
- ఇకనైనా గురుకులాలు, హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- తెలుగు రాష్ట్రాలపై భారీ వర్షాల నేపథ్యంలో రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధం
- కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి




**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**

కరీంనగర్ జిల్లాలోని ఓ పాఠశాలలో యాకుబ్ భాషా అనే అటెండర్ విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత 5 రోజుల నుండే లోతైన విచారణ జరిపి నివేదిక తెప్పించుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పోక్సో కేసు కావడంతో విషయం బయటకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని బయటకు రానియ్యలేదన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం ఉన్నట్లు తేలడంతో ఈరోజు హెచ్ఎం ను కూడా సస్పెండ్ చేశారన్నారు. ఒకవేళ లైంగిక వేధింపుల విషయంలో హెచ్ఎం, ఇతర సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు. ఒకవేళ వారి పాత్ర కూడా ఉన్నట్లు తేలితే వారిపై పోక్సో కేసు నమోదు చేసేందుకు వెనుకాడొద్దని ఇప్పటికే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. ఈరోజు కరీంనగర్ లో ఓ ప్రైవేట్ చైల్డ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వద్ద మీడియా ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. “నిన్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో జరిగిన ఘటన దారుణం. ఇది పోక్సో కేసు. పిల్లల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య. దీనిని ప్రచారం చేయడంవల్ల వాళ్ల జీవితాలు ప్రమాదంలో పడతాయి. దయచేసి మీడియా సంయమనంతో వ్యవహరించాలి”అని అభ్యర్థించారు. “ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ గత 5 రోజుల నుండి లోతైన విచారణ జరిపించారు. నివేదిక తెప్పించారు. నిందితుడికి ఏ విధమైన ట్రీట్ మెంట్ ఇవ్వాలో ఆ ట్రీట్ మెంట్ ఇస్తున్నారు. ఈ వ్యవహారంలో హెడ్మాస్టర్ నిర్లక్ష్యం కూడా ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెను సస్పెండ్ చేశారు. వారి పాత్ర ఉంటే వాళ్లపైనా పోక్సో కేసు పెట్టేందుకు వెనుకాడవద్దని అధికారులకు చెప్పాను. పిల్లలకు భరోసా ఇవ్వడంతోపాటు వారి తల్లిదండ్రులు ఆందోళన పడకుండా ధైర్యం కల్పించాలని కోరిన. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి భరోసా కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.”అని వివరించారు.

## భారతీయ యువసేవ సంఘ్ ఆధ్వర్యంలో గోమాత ర్యాలీ విజయవంతం

**తెలుగు వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28**




భారతీయ యువసేవ సంఘ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలోని చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి త్యాగరాజ కళాక్షేత్రం వరకు “గోమాతను రాష్ట్రమాతగా భావించాలి” అనే నినాదంతో ర్యాలీ నిర్వహించబడింది.
ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని గోమాత పట్ల తమ భక్తి, గౌరవాన్ని వ్యక్తం చేశారు. ర్యాలీ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ భారతీయ యువసేవ సంఘ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వెస్ట్ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి (భారతీయ యువసేవ సంఘ్) కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ జాతీయ కోర్ కమిటీ సూచన మేరకు విజయవంతంగా నిర్వహించబడింది.

**ఈ సందర్భంగా భారతీయ యువసేవ సంఘ్**

1. జాతీయ ఫౌండర్ భరణి బాలకృష్ణన్
2. జాతీయ అధ్యక్షులు రోషన్ గుప్తా
3. జాతీయ కోర్ కమిటీ చైర్మన్ డాక్టర్ సౌరవ్ దాస్
4. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్ పవార్
5. నేషనల్ జనరల్ సెక్రటరీ షేక్ షావలి
6. నేషనల్ జనరల్ సెక్రటరీ శివాజీ పానిగ్రహి
7. జనరల్ సెక్రటరీ గౌరవ్ సర్కార్ (వెస్ట్ బెంగాల్)
8. జాతీయ కార్యదర్శి ప్రశాంత్ జీ
9. సౌత్ ఇండియా కోఆర్డినేటర్ నాలి మధుసూదన్
10. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రవణ్ కుమార్
11. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాజ్
12. తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పలగాని శ్రీనివాస్ గౌడ్
13. తెలంగాణ యువమోర్చా అధ్యక్షులు పుట్టబంతి హరిబాబు
14. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కంచరెడ్డి రవిచంద్రరెడ్డి
15. ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ శివ
16. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిజ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు
17. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెసిడెంట్ ప్రణవ్ యాదవ్
18. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్
19. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ మన్సూర్
20. సికింద్రాబాద్ జిల్లా ప్రెసిడెంట్ పరమేష్

ఈ ర్యాలీని విజయవంతం చేసిన అందరికీ భారతీయ యువసేవ సంఘ్ తరఫున మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. మద్దిశెట్టి సామేలు నేషనల్ యువ మోర్చా ప్రెసిడెంట్ భారతీయ యువసేవ సంఘ్

## ఆశా లతో ఓరియంటేషన్ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో జయలక్ష్మి

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28**




కొత్తగూడెం :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ సైదులు భద్రాద్రి కొత్తగూడెం లో ఉన్న ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల ఆశలతో ఓరియంటేషన్ కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగినది దీనిలో భాగంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ఎం సి హెచ్ సర్వీసెస్ గురించి ఈ సర్వీస్ లలో భాగంగా మూడు నెలల లోపు గర్భిణీ స్త్రీల నమోదు తద్వారా హైరిస్క్ గర్భవతులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేలా చూడాలని తెలిపారు తాత్కాలిక పద్ధతులు కుటుంబ నియంతన పద్ధతులను పాటించాలని పాటించేలా ప్రోత్సహించాలన్నారు బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు తాగించడం ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇచ్చేలా చూడాలని సకాలంలో శిశువులకు సరైన సమయానికి టీకాలు ఇప్పించేలా చూడాలని పేర్కొన్నారు అలాగే అడిషనల్ డాక్టర్ సైదులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అందరూ ఫీల్డ్ లెవల్లో 12 రకాల హెల్త్ సర్వీసెస్ గురించి అందరికీ తెలియజేసేలా పనిచేయాలి అని చెప్పారు సకాలంలో గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు అలాగే ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధు వరుణ్ మాట్లాడుతూ ఎన్సీడీకి సంబంధించిన అన్ని కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ టీబీ లప్రసి మీద అవగాహన కల్పించారు అలాగే డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ ఇమ్మియేషన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరం డాక్టర్ పుల్లారెడ్డి డాక్టర్ తేజస్విని డాక్టర్ స్పందన డెమో సెక్షన్ శ్రీనివాసులు టి రమాదేవి హెచ్ ఇ డిపరంగిని హెచ్ ఈ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా వినోద్..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28:**



కామారెడ్డి జిల్లా పట్టణంలో శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నేడు కామారెడ్డి పట్టణ బీజేపీ ఎస్టీ మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు వినోద్ ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కె.రాములు, కె.ప్రవీణ్, కె.ప్రశాంత్,రాథోడ్ అనిల్, బి.నవీన్.ప్రధాన కార్యదర్శులుగా కె.నవీన్. కార్యదర్శిలుగా: బి.రవి, బి. సంజు, కె.ఆనంద్, కె. రవీందర్.క్యాషియర్ గా కె.గంగాధర్ లను నియమిస్తున్నట్టు తెలియజేశారు.పట్టణ బీజేపీ ఎస్టీ మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

## మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28**



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న కామన్ రివ్యూ మిషన్ సి ఆర్ ఎం జాతీయ ఆరోగ్య మిషన్ నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమాల నేపథ్యలో, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న సందర్భంలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడినట్లు డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమం అమలులో ఆశా వర్కర్ల నుండి ఫీల్డ్ స్థాయి వరకు సేవలను సమర్థవంతంగా అందించాలనే దిశగా సూచనలు ఇచ్చారు. ఆరోగ్య కేంద్రాలలో రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహించాలి, సమయపాలన పాటించాలి, అలాగే వైద్య సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోకూడదని ఆదేశించారు. అలాగే, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, శుభ్రత ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు జాతీయ ఆరోగ్య మిషన్ లక్ష్యాలను వివరించి పాల్గొనేటట్లు ప్రోత్సహించాలనీ ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సైదులు అదనపు డీఎం హెచ్ ఓ , భద్రాచలం, డా. చైతన్య డిప్యూటీ డీఎం హెచ్ ఓ , భద్రాచలం ప్రోగ్రాం ఆఫీసర్లు, పిఎచ్సీ మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా
- మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోంది
- మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం

**తెలుగు వెలుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28**



భద్రాచలం :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణాపై ఏర్పాటు చేస్తున్న అవగాహణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులకు మాదక ద్రవ్యాల వినియోగం, వాటి వలన కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ.పద్మావతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని, అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్త్రీ , శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను తెలియచేశారు.డి. హెచ్. ఈ. డబ్ల్యూ. కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, ఎన్ . డి.పి.ఎస్ చట్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్స్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటార్ రవి,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం..

**గంభీరావుపేట అక్టోబర్ 28 తెలుగు వెలుగు**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మంగళవారం రోజు ముచ్చర్ల తండాలో గుగులోత్ రాజు నాయక్ చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ఘటనలో దాదాపు రూ. 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. తండాలో మొత్తం కరెంట్ డబుల్ ఫేస్ వస్తుందని గతంలో హెల్పర్ కి చాలా సార్లు చెప్పిన ఏమాత్రం పట్టించుకోలేదని, కరెంటు ఎక్కువ వస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అని చెప్పిన గాని రేపుమాపు అనుకుంటూ హెల్పర్ రాలేదు అని వారి కారణంగానే ఈరోజున నా గుడిసె కాలిపోయిందని బాధితులు లబోదిబోమంటున్నారు. సెస్ అధికారులు, ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి తో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

### అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ ద్వారా: పెగడపల్లి మార్కెట్ యార్డుకు ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు మంజూరు :

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా అక్టోబర్ 28**



తెలంగాణ ప్రజా ప్రభుత్వం అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ ద్వారా జగిత్యాల జిల్లా పెగడపల్లి మార్కెట్ యార్డ్ కు రెండు ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లను మంజూరు చేయగా ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లను మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి తో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి శ్రమ లేకుండా వరి ధాన్యం తప్ప తాలును సులువుగా తొలగించే ఆటోమేటిక్ క్లీనర్ రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు రైతులకు కూలీల కొరత ఉన్నప్పుడు ఈ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అదేవిధంగా కూలీల ఖర్చు తగ్గడానికి ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్తిరెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి తోట మల్లేశం మార్కెట్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28:** కామారెడ్డి జిల్లా రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్బంగా భూ భారతి రెవెన్యూ సదస్సులలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



అలాగే, (ఎస్ ఐ ఆర్) ఎన్నికల నిబంధనల మేరకు శనివారం లోగా సమయానికి పూర్తిచేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలంని సూచించారు.ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు గురించి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటరు జాబితాలో 2025 ఓటరు జాబితాను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని, తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28:** మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.సదా శివనగర్ మండల కేంద్రం,రాంరెడ్డి మండలం లోని ఉప్పల్ వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వాతావరణ శాఖ సూచనల మేరకు తుపాను ప్రభావం వలన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేయాలనీ, రైతులు నష్టపోకుండా, ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో పాటు అవసరమైన సౌకర్యాలు వెంటనే వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో వర్షా ప్రభావంతో అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కాగా, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.కేంద్రాల వద్ద వడ్ల కాంటాలను పరిశీలించి, వాతావరణం బాగలేనందున కాంట వేసిన బస్తాలు సంరక్షించుకోవాలని సెంటర్ ఇంఛార్జీకి , సంఘ కార్యదర్శికి సూచించారు కొనుగోలు కేంద్రాలను రైతుల తమ పంటను తీసుకోవచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం ,తదితర పాటించాలని , వర్షం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వడ్ల కుప్పలు వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# పరకాల పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

**తెలుగు వెలుగు/పరకాల** మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని బిసి హాస్టల్ సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ విద్యార్థులతో మాట్లాడి అదేవిధంగా విద్యార్థులతో భోజనం చేసి విద్యార్థులతో ఆటలు, ఆడి, క్రీడ రంగంలో అందరూ ముందుండాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో వెళ్లాలని కళ్యాణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మండల ప్రజలకు ఇబ్బంది కలవకుండా మూత్రశాలలు నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి.** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోమూత్రశాలల నిర్మాణం ఆర్టీసీ మధ్య భాగాన నిర్మించడమే శ్రేయస్కరం మధ్యలో మూత్రశాలలు నిర్మించడం వలన రెండువైపుల ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటుంది మీది పక్కన ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వాళ్లు వాళ్ల వాళ్ల సొంత షటర్స్ %డ% ఓనర్ పర్పస్"లో వర్తక వ్యాపారం కొనసాగిస్తున్నారు క్రింది పక్కన ఉన్న జీపీ కాంప్లెక్స్ లో వర్తక వ్యాపారం కొనసాగిస్తున్న వారు రెంటెడ్ పర్పస్ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారు)మూత్రశాలలు అనేవి ఓ మూలన గ్రామ పంచాయతీకి సంబంధించిన షటర్ల గదులలో నిర్మాణం చేపట్టడం వలన 50"కి పైగాఎస్సీ.కుటుంబాలకు గత 12 సంవత్సరాలుగా డ్రైనేజ్ ప్రాబ్లం వలన.మూత్రల దుర్వాసన వలన దోమల ప్రభావం చాలా ఎక్కువగా ఉండటం వలన అనారోగ్యాల బారిన పడి చాలా మంది ఎస్సీ కలని వాసులు అస్వస్థతకు గురి కావడం జరిగింది అందరూ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ కూలీ నాలీ చేసుకొని జీవనం సాగిస్తున్నవారే కావున గ్రామ పంచాయతీ కార్యదర్శి. మండల పరిషత్ ఎంపీడీవో ఇట్టి విషయాన్ని మీ పరిగణలోకి తీసుకొని ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా సులబ్ కాంప్లెక్స్ కోసమే కూల్చివేసిన ఆర్టీసీ రేకుల షెడ్ అడుగు భాగానే సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం శ్రేయస్కరం అనేది మా భావన ఇట్టి సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు ఆర్టీసీ ఆవరణలో ఉన్న రేకుల షెడ్డు ఆర్టీసీ. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సులబ్ కాంప్లెక్స్ కొరకే ప్రత్యేకంగా తొలగించడం జరిగింది



# పుస్తె మట్టెలు పంపిణి చేసిన కరీంనగర్ ఆర్యవైశ్య నేతలు

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**



వీణ వంక మండలం బొంతు పల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన అమ్మాయి నవ్య వివాహం నవంబర్ 1 తేదీన నిశ్చయించడం కావడంతో , ఆ నిరుపేద నిరుపేద వివాహ కుటుంబానికి సహాయం చేయడానికి కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య నేతలు ముందుకు వచ్చారు .కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ దాతల సహకారం తో కరీంనగర్ లోని వైశ్య భవన్ లో పెళ్లికూతురు కి చీర, పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా. రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇకముందు కూడా చేస్తామని తెలిపారు,మమ్మల్ని ప్రోత్సాహిస్తూ సహాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, బొడ్ల శ్రీరాములు, తిరుపతి, అలెంకి సంతోష్ రాజ్, సంతోష్, కిరణ్ కుమార్ తో పాటు అమ్మాయి బంధువులు పాల్గొన్నారు..

# దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**



స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నూతన బస్సు ప్రారంభోత్సవం జరిగింది. 26 లక్షల రూపాయలతో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బస్సు ను అందజేసింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బస్సును ప్రారంభించి మానసిక విద్యార్థులకు కలిసి ప్రయాణించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను, వృత్తి విద్యా కేంద్రాన్ని స్థాపించి ట్రస్ట్ సభ్యులు నిర్విరామంగా దశాబ్దాల పాటు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల మానసిక వికాసానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను కొనియాడారు.ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారని, 40 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 136 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు.ఈ సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ డీజీఎం సిహెచ్ వెంకట రెడ్డి, బోర్డు డైరెక్టర్ తిరుమల, ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.వెంకటయ్య, ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు.

# ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 259 /1/1 లోని లింగగిరి శివారులో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి,

**– సిపిఎం జిల్లా నాయకులు ఈసంపల్లి బాబు**

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్** చెన్నారావుపేట మండలం లింగగిరి శివారు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న గూడులేని నిరుపేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని కానీ ఈ స్థలాన్ని కాజేయడం కోసం ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ అధికారులు పట్టించు కోకపో వడంతో ఖానాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన అజయ్ అనే వ్యక్తి గుడిసెలను కూల్చివేసి కాలబెట్టిండని ఇది చాలా దుర్మార్గమైన విషయమనీ అన్నారు.ఇట్టి విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి పోతే పోలీసులు ఫిర్యాదు స్వీకరించక పోవడం మరి దారుణమన్నారు కావున ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి పేదలపై దాడి చేసిన అజయ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకో వడంతో పాటు పేదలకు రక్షణ కల్పించి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసి ఇవ్వాలనీ అన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నెక్కొండ ఏరియా కార్యదర్శి నవీన్ల స్వామి జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ఏరియా కమిటీ సభ్యులు మొగులూరు శారద గుడిశ వాసుల నాయకులు మాదారం శ్రీనివాసు మాదారపు నరసయ్య పాలకుర్తి వెంకన్న కాటస్వామి వెంకటమ్మ తదితరులు పాల్గొని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు.



# రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు వృద్ధ కళాకారులకు పెన్షన్లు పేద కళాకారులకు ఇల్లు మంజూరు చేయాలి ఉచితంగా ఆరోగ్య కార్డులు ఇవ్వాలి ప్రభుత్వాన్ని వేడుకున్న

**– తాళ్ల పెల్లి వెంకటలక్ష్మి గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు**

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 28** కరీంనగర్ జిల్లాకేంద్రంలోని తిరుమల నగర్ జానపద వృత్తి కళాకారుల సంగం జిల్లా స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు తాళ్ల పెల్లి వెంకటలక్ష్మి గౌడ్ కళాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలని కళాకారులకు ఆరోగ్య కార్డు ఉచితంగా ఇవ్వాలని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ద్వారా గుర్తింపు మంజూరు చేయాలని కార్యక్రమాలకు కళాకారులకు ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కళాకారులకు కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని ఆమె పేర్కొన్నారు మలిదశ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని అలాంటి కళాకారులకు ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా వృత్తి కళాకారుల సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్ని జిల్లాల్లో కమిటీలు నిర్మాణం చేస్తామని ఆమె పేర్కొన్నారు కళాకారులు అడిగే డిమాండ్లు న్యాయబద్ధమైనయని ఆమె అన్నారు వచ్చే నెలలో హైదరాబాదులో రాష్ట్రస్థాయి సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమానికి మరో అతిథి ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ గారిచే రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కళాకారులు ఐక్యమత్యంతో ఉండి వారి హక్కులను సాధించాలని ఆయన పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమం అంటేనే కళాకారుల ధూంధాం కార్యక్రమం గుర్తొస్తుందని వారన్నారు మీ హక్కుల సాధన కోసం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు మీ సంఘం బలోపేత కోసం నిరంతరంగా కృషి చేయాలని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం దాట్ల నిర్మల ఎద్దు మమత మల్యాల కొమురయ్య న్యాతరి పద్మ పెరుమల్ల గంగయ్య బూడిద అనసూర్య శ్యామల కేశబో యిన రమాదేవి చిలక రజిత ఆడెపు రజిత ఈర్ల స్వాతి వాణికరజిత మమత సముద్రాల ఓంకార్ దాట్ల నిర్మల తాండ్ర స్వర్ణలత బండారి స్వప్న ఉప్పు మల్లేశ్వరి%అ% మిడిమిల్లి రేణుక గిట్ల సునీత మామిడి రాజేశ్వరి బుర్ర సరూప భూమా సవిత కళాకారులు తదితరులు పాల్గొన్నారు



# త్వరలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు

- ఉనికిని కాపాడుకునేందుకు ధర్నాలు చేస్తున్నారు
- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదు
- పత్రికా మిత్రుల సమావేశంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు

**తెలుగు వెలుగు, పెబ్బేర్ అక్టోబర్ 28**

పెబ్బేరు పట్టణంలో సోమవారం రోజు బిఆర్ఎస్ నాయకులు పట్టణ అభివృద్ధి పనులు చేపట్టాలని చేసిన ధర్నాకు కౌంటర్ గా మంగళవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించి బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు ధర్నాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తోందని పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఇటీవల మున్సిపల్ అధికారులు, పెబ్బేరు కాంగ్రెస్ నాయకులతో భేటీ అయిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఈ నెల 29 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తారని ప్రకటించడంతో ఎక్కడ తమ ఉనికి పోతుందోనన్న భయంతో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనులు బీఆర్ఎస్ పాలకవర్గం ఉన్న సమయంలోనే ప్రారంభమయ్యాయి. నిధులు ఉండి, టెండర్ల ప్రకియ పూర్తయినా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారని అన్నారు. బాధితుల ఇండ్లను నిర్దక్షిణ్యంగా కూలగొట్టారు.. రహదారి విస్తరణకు అడ్డుగా తమ పార్టీ వాళ్ల ఇళ్లను మాత్రం తొలగించలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిపై దుమ్మెత్తి పోస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో




పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించా లేక పోయారని వాపోయారు. మేఘా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సంత్సరం లోపే పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ. 11 కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలకవర్గం మున్సిపాలిటీలో మిగులుగా ఉన్న రూ. 4 కోట్లను దుర్వినియోగం చేసి స్వప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనంతగా వనపర్తిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డు పడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తోమాలపల్లి వద్ద స్థలం కేటాయించి నిర్మాణానికి పూనుకున్నారని చెప్పారు. అదేవిధంగా పట్టణ శివారులోని సర్వే నం. 162లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే పెట్రోల్ బంకును ప్రారంభించనున్నారని అన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

**తెలుగు వెలుగు, భద్రాది కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం ప్రముఖ వ్యాపారి బిక్కుమల్ల హనుమంతరావు, వారి నాన్న బిక్కు మల్ల రాములు, నిన్న మరణించడం జరిగినది. ఈరోజు అంతక్రియలు పాల్వంచ పట్టణంలో అంతిమయాత్ర పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రముఖులు పాల్గొనడం జరిగినది అంతిమయాత్రలో దమ్మపేట మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పెద్దమ్మ గుడి దేవాలయం మాజీ కమిటీ చైర్మన్ మహిపతి రామలింగం, పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, ములకలపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బిక్కుమల్ల సుధాకర్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ధార నరసింహారావు, చార గుండ్ల దేవి ప్రసాద్ మరియు ప్రముఖ వ్యాపారస్తులు రైతులు తదిరులు పాల్గొన్నారు

# తీగల గుట్టపల్లిలో ఘనంగా ఛత్ పూజ పండగ

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**



కరీంనగర్ పట్టణం తీగలగుట్టపల్లి 2వ డివిజన్ లో ఉత్తరప్రదేశ్ సోదర సోదరీమణులు ఛత్ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తీగలగుట్టపల్లి ఫోటో డివిజన్లోని బతుకమ్మ కుంట వద్ద ఈ పూజ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పాల్గొని , అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ వర్షిత ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే..

- చెన్నమల్ల చైతన్య శాతవాహన యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ (జేఏసీ) చైర్మన్ వ్యవస్థాపకులు

**తెలుగు వెలుగు హుజురాబాద్ అక్టోబర్ 28**




హుజరాబాద్ పట్టణంలో పాత్రికేయుల సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ జేఏసీ చైర్మన్ చెన్నమల చైతన్య మాట్లాడుతూ ఇటీవల హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామం గురుకులంలో 10వ తరగతి చదువుతున్నటువంటి శ్రీవర్షిత ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది. ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే తను చనిపోయిందని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనని దీనికి పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తక్షణమే బాధ్యత వహించాలని వెంటనే ప్రభుత్వం ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని సిబ్బంది కూడా మేము జారీ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనిమా విద్యార్థి సంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకూడదని మా తరఫున హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని సంవత్సరాలు అవుతున్నప్పటికీ కనీసం విద్యాశాఖ పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు, తక్షణమే విద్యాశాఖ మంత్రినీ కేటాయించి గురుకులాల్లో ఉన్న మౌలిక సదుపాయాలను వెంటనే పునర్నిర్మానం చేయాలని డార్మెంటరీ రూమ్స్ అన్ని చేంజ్ చేసి తక్షణమే విద్యా రంగానికి బడ్జెట్ ప్రవేశపెట్టి నూతన హాస్టల్స్ భవనాలను నిర్మించాలని కోరారు. విద్యాశాఖ పట్ల మీరు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓసి లలో ఉన్నటువంటి పేద కుటుంబంలో పుట్టినటువంటి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించదని ఒక ఆకాంక్షతోటే మీరు అడుగులు వేస్తున్నారని అర్థం అయిపోయింది.

# కామారెడ్డి పట్టణ మహిళ మోర్చా కార్యవర్గ ఎన్నిక..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28:**



శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో నేడు కామారెడ్డి పట్టణ బీజేపీ మహిళ మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ మహిళ మోర్చా పట్టణ అధ్యక్షురాలు కంది. బాలమణి ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా: ఏం. లక్ష్మీ, పీ. కౌసల్య ,బి. వరలక్ష్మి ,ఎస్. రేణుక, కె. అనసూయ. ప్రధాన కార్యదర్శులుగా: యూ. అక్షయ. ఏ. రజిత కార్యదర్శిలుగా :జి. రత్నం ,కె. ప్రమీల ,బి. లావణ్య ,హేమలత క్యాషియర్ గా: జి. జ్యోతి కార్యవర్గ సభ్యులుగా: సరిత, రత్నం, సురేఖ, ఏం రాణి, అరుణ, లింబవ్వ, బి. సిద్దవ్వ, నందిని, అనిత, సుశీల, వనిత. పట్టణ బీజేపీ మహిళ మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

# సంగారెడ్డి వైద్య ఆరోగ్య శాఖలో నడుస్తున్న వసూళ్ల దందా, చోద్యం చూస్తున్న కాంగ్రెస్ నాయకులు

## - టీఆర్టి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి జ్యోతి పండాల్

**తెలుగు వెలుగు/అక్టోబర్ 28. అనిల్ రిపోర్టర్.**

కాంగ్రెస్ పార్టీ అనగానే మొదటగా మనం గుర్తు చేసుకోవాల్సిన విషయం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అని, కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే ఉంటదో అక్కడ అన్ని ప్రభుత్వ శాఖల్లో దోపిడీ తప్పితే పని ఉండదని జీ న్యూస్ లో వైద్య ఆరోగ్య శాఖ కి సంబంధించిన గలీజ్ బాగోతలను చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. నేను రాజకీయంలోకి వచ్చినప్పటినుండి జహీరాబాద్ నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల పైన చాలా సార్లు మాట్లాడటం జరిగింది పోరాటం కూడా చేయడం జరిగింది. కానీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గాని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని చాలా చాలా స్పష్టంగా చెప్పాల్సి వస్తుంది. జహీరాబాద్ నియోజకవర్గం లో ఉన్న మన వార్త రిపోర్టర్ ఒక గ్రూపులో ప్రతిరోజు కూడా డాక్టర్లు సమయానికి రావడం లేదు, అందుబాటులో లేరు అని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎవ్వరు కూడా దానిపైన స్పందించిన వారు లేరు దానిపైన యాక్షన్ తీసుకున్నారు అన్న వార్త కూడా వినిపించలేదు. జిల్లాలో ఉన్న మెడికల్ ఆఫీసర్స్ లంచం తీసుకోవడం వల్ల జహీరాబాద్ నియోజకవర్గంలో గాని జిల్లాలో గాని వైద్యులు అందుబాటులో ఉండడం లేదని అర్థం చేసుకోవాలి. బలవంతంగా డిప్యూటేషన్లకి ఒక రేటు మరియు వీఆర్ఎస్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులతో బలవంతంగా డబ్బులు కోసము వాళ్ళ విఆర్ఎస్ ని ఆపడానికి ఒక రేటు, ఆసుపత్రికి పోకుండా జీతం తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించడానికి ఒక రేటు, ఇలా ప్రతిదానికి ఒక రేటు గట్టి లక్షల్లో కోట్లల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంపాదించుకోవడం చాలా చాలా



ఆశ్చర్యానికి గురిచేస్తుంది

# ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి

- ఆరోగ్యమే మహాభాగ్యం
- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు

**బోధన్ ప్రతినిధి. తెలుగు వెలుగు, 28 అక్టోబర్**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో పోషణ మాసం మహెూత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు పాల్గొన్నారు.. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించి సంప్రదాయ పద్ధతిలో చీరలు, గాజులు, పూలు, పండ్లు అందజేశారు.. ఆ తర్వాత నూతనంగా జన్మించిన పిల్లలకు అన్న ప్రాసన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన, బలమైన సమాజ నిర్మాణం పౌష్టికాహారంతోనే సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి గర్భం నుంచే పునాది జరగాలన్నారు.. తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోగలిగితే పుట్టబోయే పిల్లలు కూడా బలంగా, దృఢంగా, ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు.. పిల్లలు, గర్భిణులు, బాలింతలు మరియు కిశోర బాలికల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, ఆరోగ్య అవగాహన పెంపొందించడం చాలా అవసరమని అన్నారు.. ఆరోగ్యకరమైన సమాజం కోసం అంగన్వాడీలు చేస్తున్న కృషిని అభినందించారు.. మారుతున్న మన ఆహారపు అలవాట్ల కారణంగా మన ఆరోగ్యం చెడిపోతుందని, వివిధ రోగాలకు గురవుతున్నామని అన్నారు..

# ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధే లక్ష్యం పరకాలలో మహిళా డైరీ ఏర్పాటు

- రేవూరి ప్రకాశ్ రెడ్డి

**తెలుగు వెలుగు హన్మకొండ**



ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేయనున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సొసైటీ సేవలు విస్తరించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పరకాల మహిళా డైరీ స్థాపనకు సంబంధించి సభ్యులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాతే ప్రారంభిస్తామని చెప్పారు. చట్టబద్ధంగా, ప్రభుత్వ నియమావళి ప్రకారం డైరీను ఏర్పాటు చేస్తేనే ప్రభుత్వ నిధులు లభించే అవకాశం ఉంటుందని వివరించారు. సబ్సిడీ నిధులు పొందాలంటే సభ్యత్వం, వాటాదారుల మూలధనం పెంపు అవసరమని సూచించారు. డైరీ నిర్మాణం కోసం దామర మండలం కేంద్రంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించామని తెలిపారు. తొలి దశలో పరకాల, నడి కూడా మండల కేంద్రాల్లో పాల సేకరణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. సభ్యులు, సిబ్బందికి గేదెల పెంపకం, పాల సేకరణ, పశుగ్రాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మహిళలు సమూహంగా డైరీ సొసైటీలో భాగస్వాములై ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డీ. ఆర్. డి. ఓ శ్రీనివాస్, మెప్మా అధికారులు, డిసిఒ అధికారులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ పురుషుల పొదుపు సంఘం. సామూహిక బీమా పథకం కింద

- కాసం విమలకు 95,994 రూపాయలు అందజేత

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**



దుగ్గొండి మండలం పోనకల్ గ్రామ శివాజీ పురుషుల పొదుపు సంఘం సభ్యులు కాసం లింగమూర్తి అనారోగ్య కారణాలవల్ల మరణించడం జరిగింది. ఈరోజు అనగా మంగళవారం నాడు తన నామీని అయినా కాసం విమలకు సామూహిక భీమా పథకం కింద మంజూరైన 95,994 రూపాయలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లడే మోహన్ రావు అధ్యక్షులు కిటికీ బాబురావు ఉపాధ్యక్షులు పాలకవర్గ సభ్యులు గుండెకారి రాజేశ్వరరావు, గుండె రాజేందర్ పిల్లల వేణు, తాటికొండ కళ్యాణ్ కుమార్, కిటికీ సాంబయ్య, గూడెపు అమరేందర్, గట్ల రాజు, కాసం రమేష్ ,మైనాల రాజేశ్వరరావు, దామెర చిన్నబాబు, సిరూరి రాజేశ్వరరావు ఘనకుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మాదకద్రవ్యాల ముప్పుపై వ్యాసరచన పోటీలు

**తెలుగు వెలుగు కొమురం భీమ్ ఆసిఫాబాద్ అక్టోబర్ 28**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా వాంకిడి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలో"లిమాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఏ విధంగా దూరంగా ఉండాలి "అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వాంకిడి ఎస్సై మాట్లాడుతూ...మాదకద్రవ్యాలు ఒకసారి అలవాటయితే జీవితాన్ని –చీకటిలోకి నెడతాయి.పోలీసులు మాదకద్రవ్యాలవ్యాప్తిని అరికట్టడంలో ముందుండిపోరాడుతున్నాము,అలాగే యువత కూడా జాగ్రత్తగా ఉండి ఈ ప్రమాదకర అలవాట్లను పూర్తిగా దూరం పెట్టాలి అని తెలిపారు.ఈ కార్యక్రమలో వాంకిడి ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా డైరీ సహకార సంఘాల ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి మేనేజింగ్ డైరెక్టర్ .I.R.S. కె. మురళీధర్

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. మురళీధర్ %× = ౫% తేదీ 27 - 10 - 2025 యన్టీఆర్ జిల్ల నందిగామ డివిజన్ పరిధి లో ఉండే పాల కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఈ పర్యటనలో భాగంగా ముందుగా యన్టీఆర్ జిల్ల వీర్లుపాడు మండలం లోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన పిదప నందిగామ పశు వర్ధక శాఖ డివిజనల్ ఆఫీసు మీటింగ్ హాల్ నందు మహిళా పాడి రైతులతో సమావేశంలో పాల్గొన్నారు ఈ సమావేశమునకు వారితోపాటు అదే సంస్థలో పని చేయుచున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కేవీ రమణ మరియు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంకట సిద్ధులు మరియు శ్రీ రవి పాల్గొన్నారు. జిల్లా లో మహిళా డైరీ సహకార సంఘాలను ఏర్పాటు చేయుటకు ఒక సహాయ సంచాలకుల వారిని మరియు ఒక వెటర్నరీ డాక్టర్ను నియమించడం వలన ఇప్పటివరకు ఈ నందిగామ పరిధిలో 12 గ్రామాల లో మహిళా డైరీ పాల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది సదరు మహిళా డైరీ సహకార సంఘాలకు మేనేజింగ్ డైరెక్టర్ వారు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు సంఘ సభ్యులకు అందజేయడం జరిగినది. మరియు ఈ సమావేశము నందు మాట్లాడుతూ ప్రతి గ్రామం లో మహిళా డైరీ సహకార సంఘాలను ఏర్పాటు చేసి తధనుగుణంగా పాల ఉత్పత్తిని పెంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవలసినదిగా మహిళా సంఘాలను కోరారు సదరు మహిళా డైరీ సహకార సంఘాలకు కావలసిన తోడ్పాటు ప్రభుత్వం తరపున అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు ఈ మహిళా డైరీ సహకార సంఘాలకు కావలసిన పాడి గేదెల రుణాలను కే.డి.సి.సి. బ్యాంకు ద్వారా గాని లేదా ఇతర బ్యాంకుల ద్వారా గాని అందించే అందించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు




## బంగారు పతకం సాధించిన హుస్నాబాద్ బాలుర పాఠశాల విద్యార్థి.

**తెలుగు వెలుగు సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ అక్టోబర్ 28**



ఈ నెల 16 తేదీ నుండి 18 తేదీ వరకు పటాన్ చెరువు మైత్రి గార్డెన్స్ లో నిర్వహించిన 14 సంవత్సరాల బాలుర 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర )హుస్నాబాద్ 8 వ తరగతి విద్యార్థి నూనె దివాకర్ ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ప్రతినిత్యం చేసి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు పిడి ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడేమ్ లింగమూర్తి ప్రధానోపాధ్యాయులు కే వాసుదేవరెడ్డి మరియు సీనియర్ క్రీడాకారులు ఎం డి హాసన్ గారు క్రీడాకారునీ శాలువాతో సన్మానం చేశారు. క్రమశిక్షణ తో శిక్షణ పొంది భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని హుస్నాబాద్ పట్టణానికి మరియు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. క్రీడాకారునికి శిక్షణ ఇచ్చినటువంటి పిడి ఆర్ శ్రీనివాసును కోచ్ కృష్ణను గ్రంథాలయం చైర్మన్ కేడేమ్ లింగమూర్తి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వాసుదేవ రెడ్డి గారు సీనియర్ క్రీడాకారుల ఎండి హసన్, గంపల శ్రీనివాస్, బత్తుల రావి, నోముల బాలయ్య అనిల్ ఉపాధ్యాయులు పంజా రాజమల్లు వెంకట మల్లు భాస్కరాచారి పాల్గొన్నారు.

## ప్లే గ్రౌండ్ ను పరిశీలించిన ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి

- కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ
- ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు

**తెలుగు వెలుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28**



సింగరేణి :కోల్ ఇండియా లిమిటెడ్, ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ కాలనీ లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు అధికారుల పర్యవేక్షణ.ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా మంగళవారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు కార్పొరేట్ అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ నవంబర్ 28 నుండి నవంబర్ 30 వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా అక్టోబర్ 28**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన ఉరుమళ్ళ ఎల్లారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం ఎల్లారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, మృతుని కుమారులు ఉరుమళ్ల వేణు, కిరణ్ లను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణ హరి, ఇప్ప మహిపాల్ రెడ్డి, పెయ్యాల రాజు, ఇప్ప గంగారెడ్డి, పెయ్యాల నరసింహారెడ్డి, మాధవరెడ్డి, మౌలానా, ఉపేందర్ రెడ్డి, లింగారెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు పెగడపల్లి మండల అధ్యక్షులు పెగడపల్లి గ్రామ రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## తిరుమల తిరుపతి శ్రీవారి మెట్లోఉత్సవం లో శ్రీ మణికంఠ నవయుగ కోలాటం బృందాలు

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

తిరుమల తిరుపతి దేవస్థానం నందు శ్రీ మణికంఠ నవయుగ కోలాట బృందం స్వామివారి సేవలో దాస సాహిత్య ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో శ్రీవారి సన్నిధిలో జరిగే ఉత్సవాల్లో మెట్లోత్సవం సందర్భంగా జరుగుతున్నటువంటి కోలాట భజన బృందాల కార్యక్రమం లో పాల్గొంటున్న శ్రీ రామ కోలాట భజన బృందం భీమవరం గ్రామం వత్సవాయి మండలం టీం లీడర్ దురిశేటి దుర్గ నీలం జ్యోతి నర్ల రవీంద్రమ్మ సభ్యులు శ్రీ మణికంఠ కోలాట బృందాల మాస్టర్స్ వారి ఆధ్వర్యంలో తిరుమల ప్రయాణం భగవంతుని సేవ భక్తి పూర్వకంగా సమర్పించుకొని కోలాట కళా నృత్య ప్రదర్శనకు బయలుదేరిన భీమవరం శ్రీరామ కోలాట భజన బృందం గురువు శ్రీ మణికంఠ కోలాట బృందాల మాస్టర్ మణికంఠ మాస్టర్ పర్యవేక్షణలో ఆనంద ఉత్సవాలతో సంతోషంగా పాల్గొంటున్నారు.తిరుమల దాస సాహిత్య ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న తిరుమల తిరుపతి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో పవిత్రంగా పుణ్యక్షేత్రమైనటువంటి మహా దేవస్థానం సన్నిధిలో శ్రీవారి మెట్లోత్సవం వైభవంగా జరిగే కార్యక్రమంలో మణికంఠ బృందాలు ప్రతీ సంవత్సరం పాల్గొంటున్నాయి ఈ రోజు తిరుపతి ప్రయాణం స్వామివారి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని సమాజంలో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మణికంఠ బృందాలు ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమంలో భక్తిపూర్వకంగా శ్రీవారి సేవలో పాల్గొనేందుకు ముందుగా ఉన్నాయి అవకాశం కల్పిస్తున్న ఆనంద తీర్థాచార్యులు అలాగే శ్రీ వెంకటేశం గారు సురేష్ గారు గణేష్ లకం ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుతూ స్వామివారి దర్శనం ఎంతో సంతోషంగా ఉంటుందని అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నారు





## ప్రజా సంఘాలు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో ధర్నా

- సిఐటియు మాలి సంఘం ఎమ్మార్పీఎస్
- కూటికేల ఆనంద్ రావు సిఐటియు మండల కన్వీనర్ మాట్లాడుతూ



**తెలుగు వెలుగు కొమురం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రొడ్డ శంకర్, అక్టోబర్ 28**

మండల కేంద్రంలో ఆధ్వర్యం అంబేద్కర్ స్టాచ్ నుండి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఫారెస్ట్ ఆఫీసు ముందర ధర్నా చేయడం జరిగింది కేరమేరి కేంద్రంలో ప్రజలకు కోతుల బెడద నుండి రక్షించాలని కెరమెరి మండల కేంద్రంలోని కోతుల బెడదతో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు ఫారెస్ట్ అధికారులు కోతుల బెడద నుండి ప్రజలకు రక్షించాలని ఎన్నిసార్లు విన్నవించిన వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే పరిస్థితి లేదు. కెరమెరి మండల కేంద్రంలో ఉన్న గుడిసెల పెంకుటి ఇండ్లలో పైనుండి పై నుండి ఇంట్లో వెళ్లి నిత్యవసర సరుకులను ధ్వంసం చేస్తున్నాయి రేకాడితే డొక్కాడని ప్రజలు కోతుల ఇంట్లో ఉన్న వస్తువులని ధ్వంసం చేయడం మూలంగా పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఉంది కావున మీరు ఎఫ్ ఆర్ ఓ జోక్యం చేసుకొని మండల ప్రజలకు కోతుల బెడద నుండి రక్షణ

## సిఐటియు ఆధ్వర్యంలో 140 మంది వాటర్ మెన్స్ ఎలక్ట్రిషన్స్ చేరిక..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28:**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ మెన్స్ ఎలక్ట్రిషన్స్ సంపుల వద్ద పనిచేసే లీకేజ్ మోటార్ టీం అందరు కలిసి సిఐటియు లో చంద్రశేఖర్ రాజనర్సు ఆధ్వర్యంలో 140 మంది చేరడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ. వాటర్ సప్లై కమిటీ వేయడం జరిగింది.ఇట్టి కమిటీకి అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షుడిగా అయాజ్ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనర్సు ఉపాధ్యక్షుడు కాత్రియాల ప్రభు వై రాజు కే సాయి భూలక్ష్మి కోశాధికారి నాగరాజు సహాయ కార్యదర్శి ముధం కృష్ణ, నర్సింలు ఆర్గనైజేషన్ సెక్రటరీ అజయ్ అబ్బాస్ సలహాదారులు అన్నపల్లి శ్రీనివాస్ ఖలీముద్దీన్ ఇస్మాయిల్ మహేష్ ధర్మసేన రవీందర్ శంకర్ కార్యవర్గ సభ్యులు భాస్కర్ మహమూద్ ఎల్లవ్వ సుజాత సంజీవ్ నవీన్ చరణ్ సంగారెడ్డి కే లింగం బాల్ నర్సు రాములు అన్వర్ బాలయ్య సత్యం వై రాజు బాపిరాజు దేవేందర్ ఏ శంకర్ టి నర్సింలు బాలరాజ్ ఎం సత్యం వై నర్సింలు కే శ్రీనివాస్ ఎస్ కే కలీం బాల్రాజ్ అంజద్ పిట్ల శీను ఇకమికి కార్మికుల హక్కుల కోసం పని చేయాలనీ వారు సూచించినరు తదితరులు పాల్గొన్నారు.

# ఛాత్ పూజ కార్యక్రమానికి అతిథిగా హాజర్రై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**తెలుగు వెలుగు ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి అక్టోబర్ 28**

శామీర్ పేట చెరువుదగ్గర ఛాత్ పూజ కార్యక్రమానికి అతిథిగా హాజర్రై శుభాకాంక్షలు తెలియజేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.బీహార్ యూపీ సమాజం దీపావళి పండుగ ఆరు రోజుల తర్వాత..నాలుగు రోజుల పాటు ఛాత్ పూజ చేసుకుంటారు.శని ఆది సోమ మంగళవారాల్లో ఈ పూజ చేసుకుంటున్నారు.సూర్య భగవానుడికి పూజ చేసి శక్తి ఇవ్వాలని ఆశీర్వాదం అందించాలని మీరంతా పూజలు చేస్తున్నారు.కేవలం మీ కోసమే కాదు ప్రపంచ ప్రజలందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని పూజించడం సంతోషం. మీ అందరికీ శుభాకాంక్షలు.హైదరాబాదులో మాత్రమే కాదు దేశమంతా బీహార్, యూపీ, బెంగాల్ వారు విస్తరించి ఉన్నారు. నిర్మాణరంగంలో ఎక్కువమంది బిహారినే పనిచేస్తున్నారు.తెలంగాణ పల్లెల్లో పొలం పనులు





కూడా బిహారిలే చేస్తున్నారు. డైరీఫాంలో , కాటన్, మిర్చి, రైస్ మిల్స్, కన్స్ట్రక్షన్ లలో పని చేసేవారు ఎవరున్నారు అంటే అది యూపీ, బీహార్ వాళ్ళే.కరోనా సమయంలో నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నాను.ప్రతిరోజు వేలమంది ప్రజలు నడుచుకుంటూ ఉత్తర భారత దేశానికి వెళ్తామని బయలుదేరు . అప్పుడే అర్థమైంది దాదాపు 17 లక్షల మంది ఉత్తర భారతదేశం నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారని.దేశాభివృద్ధిలో మీ పాత్ర మరువలేనిది. మేడిన్ ఇండియాను నిజం చేసి చూపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి మీ అండదండలు అవసరం. ఎన్నికలలో హామీ ఇచ్చినట్లు మీకు ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఉంటాను. మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను. మరోసారి మీ అందరికీ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విక్రంరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, మల్లికార్జున్, శ్రీకాంత్ రెడ్డిలు, బిహారీ సమాజం నుంచి ప్రమోద్ శర్మ, తికధర్ యాదవ్, భావేష్ యాదవ్, నరేంద్ర సింగ్, ముని లాల్ శర్మ, బిపిన్ శర్మ, సురేష్ శర్మ, దీపక్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి. కొమ్ము గణేష్

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**

ప్రజా భవన్లో వినతి పత్రం ఇచ్చిన ప్రథమ చికిత్స వైద్యులు.గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తున్న ఆర్ ఎం పి,పి ఎం పి,ప్రథమ చికిత్స వైద్యులపై ఇటీవల టీజిఎంసి సభ్యులు దాడులు చేయడాన్ని ఆపాలని వారికి శిక్షణలు ఇచ్చి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ లోని ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్లో ప్రజా భవన్ ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డికి ప్రథమ చికిత్స వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద వేణుగోపాల్ గౌడ్,ప్రథమ చికిత్స వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొమ్ము గణేష్ లు కలసి మంగళవారం స్వయంగా వినతి పత్రం అందజేసి పరిస్థితిని వివరించగా మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎండార్స్ చేసి ఆన్ లైన్ చేపించి పంపించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పురాతన కాలం నుండి గ్రామీణ పేద ప్రజలకు అత్యవసర




సమయంలో ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజల మధ్యలో మమేకమై ఉంటున్నామని, రాత్రి, పగలు,అనే తేడా లేకుండా చలికి, వానకు ఎలాంటి పరిస్థితుల్లోనైనా రోగులకు ప్రథమ చికిత్స వైద్యం అందించి తప్పనిసరి పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం సంబంధిత ప్రభుత్వ హాస్పిటల్ కు కానీ లేదా పేషేంట్ల అభిప్రాయం మేరకు క్వాలీఫైడ్ డాక్టర్ ల వద్దకు పంపించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇస్తామని 429 జీవో ప్రకారము కొంత కాలం శిక్షణలు ఇచ్చారని గుర్తు చేసినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ వైద్యులకు శిక్షణలు ఇచ్చి,టీజిఎంసి సభ్యుల దాడులు ఆపి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రజా భవన్ ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి పూర్తి వివరాలు విని గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స వైద్యం అందించేది గ్రామీణ వైద్యులేనని మీ కోరిక న్యాయబద్ధమైనదేనని భావించి మీరు లేకపోతే గ్రామాల్లో ప్రథమ చికిత్స వైద్యం అందకుండా పోతుందని భావించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వెంటనే సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. వెంటనే స్పందించి మా వినతి పత్రం స్వికరించిన డాక్టర్ జీ.చిన్నారెడ్డికి, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# గుండె ఆపరేషన్ కోసం రక్తదానం చేసి ఆదుకున్న న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 28**

**- ఓ నెగటివ్ రక్తాన్ని 67 సార్లు దానం చేసిన బేతి మహేందర్ రెడ్డి.**
**- రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి.**
**- బీజేపీ నేత, రక్తదాత బేతి మహేందర్ రెడ్డి పిలుపు.**

ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 67 సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేయడం జరిగిందని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య (70 ఏళ్లు) అనే వ్యక్తి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో




తీవ్రమైన గుండె నొప్పితో భాదపడుతూ చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 67 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్య%శీ%గా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి కోరారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళి మెగా రక్తదానం

- రక్తదానం ప్రాణదానంతో సమానం
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితె

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళి మెగా రక్తదాన శిబిరమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితె అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా హాజరై,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ,ప్రజలు,ఆటో డ్రైవర్లు,పోలీస్



అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. మనం చేసే రక్తదానం వలన అత్యవసర



సమయంలో ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ,మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్,నటేష్, ఆర్.ఐ లు మధుకర్,రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు, డాక్టర్ సంధ్యారాణి, కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుడ్ల రవి, పెండ్యాల కేశవరెడ్డి, బుస్స ఆంజనేయులు, కరీంనగర్, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు కాపాడాలి..



- అభివృద్ధికి బిజెపి అడ్డు కాదు
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

రాజన్న ఆలయంలో చేపట్టిన విస్తరణ అభివృద్ధి పనుల్లో హిందువుల మనోభావాలు కాపాడాలని, అభివృద్ధి పేరుతో కోటిలింగాలను తీసేసి దర్గాను తొలగించకుండా ఉంటే సహించేది లేదని భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధిలో హిందువుల మనోభావాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ గరీమా అగ్రర్వాల్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ రాజన్న ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి విస్తరణ పనులకు వ్యతిరేకం కాదని, ఆలయంలోని దర్గాను తొలగించిన తర్వాత ఏ కార్యక్రమమైన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి, జిల్లా కార్యదర్శి గొప్పడి సురేందర్రావు, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, సిరిసిల్ల, వేములవాడ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, రాపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తీగల గుట్టపల్లిలో ఘనంగా ఛత్ పూజ పండగ.

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 28**

కరీంనగర్ పట్టణం తీగలగుట్టపల్లి 2వ డివిజన్ లో ఉత్తరప్రదేశ్ సోదర సోదరీమణులు ఛత్ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తీగలగుట్టపల్లి ఫోటో డివిజన్లోని బతుకమ్మ కుంట వద్ద ఈ పూజ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పాల్గొని , అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# పుస్తె మట్టెలు పంపిణి చేసిన కరీంనగర్ ఆర్యవైశ్య నేతలు..

వీణ వంక మండలం బొంతు పల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన అమ్మాయి నవ్య వివాహం నవంబర్ 1 తేదీన నిశ్చయించడం కావడంతో , ఆ నిరుపేద నిరుపేద వివాహ కుటుంబానికి సహాయం చేయడానికి కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య నేతలు ముందుకు వచ్చారు .కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ దాతల సహకారం తో కరీంనగర్ లోని వైశ్య భవన్ లో పెళ్లికూతురు కి చీర, పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా.రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇకముందు కూడా చేస్తామని తెలిపారు,మమ్మల్ని ప్రోత్సాహస్తూ సహాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, బొడ్ల శ్రీరాములు, తిరుపతి, అలెంకి సంతోష్ రాజ్, సంతోష్, కిరణ్ కుమార్ తో పాటు అమ్మాయి బంధువులు పాల్గొన్నారు..

# వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 28:**





గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు పర్యవేక్షణలో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోదావరిఖనిలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను తిలకించి పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్, షీ టీం, సైబర్ నేరాలు, రికార్డ్ షీట్స్ ప్రాముఖ్యత విభాగాలను ప్రత్యక్షంగా చూపించారు.. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులుగా ఉండాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒన్ టౌన్ పోలీస్ వాళ్ళ సహకారంతో విద్యార్థులు స్వయంగా పాల్గొనడం ద్వారా పూర్తి అంశాలు స్వయంగా అవగాహన పొందారు.షీ టీం తదితర అంశాలను పిల్లలు ఆసక్తికరంగా స్వయంగా వినడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు సమర్థవంతంగా పాల్గొన్నారు. విద్యార్థులకు మంచిభవిష్యత్తు అభివృద్ధికి అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

# 36వ సారి రక్తదానం చేసిన ముస్తఫా

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 28:**

సింగరేణి ఏరియా హాస్పటల్‌లో మంగళవారం ఓ పెషేంట్ కు అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఉన్న సందర్భంలో, రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఇది ముస్తఫా 36వ రక్తదానం, సేవా భావానికి నిదర్శనం. అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే ఈ మహత్తర సేవకు పలువురు ముస్తఫా ను అభినందించారు. మానవత్వం మరిచిపోని ముస్తఫా సేవా మనసు యువతకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు.



# లైంగిక వేధింపుల్లో హెచ్ఎం, సిబ్బంది పాత్రపై విచారణ కొనసాగుతోంది. బండి సంజయ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 28**

**కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**



కరీంనగర్ జిల్లాలోని ఓ పాఠశాలలో యాకుబ్ భాషా అనే అటెండర్ విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత 5 రోజుల నుండే లోతైన విచారణ జరిపి నివేదిక తెప్పించుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పోక్సో కేసు కావడంతో విషయం బయటకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని బయటకు రానియ్యలేదన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం ఉన్నట్లు తేలడంతో ఈరోజు హెచ్ఎం ను కూడా సస్పెండ్ చేశారన్నారు. ఒకవేళ లైంగిక వేధింపుల విషయంలో హెచ్ఎం, ఇతర సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు. ఒకవేళ వారి పాత్ర కూడా ఉన్నట్లు తేలితే వారిపై పోక్సో కేసు నమోదు చేసేందుకు వెనుకాడొద్దని ఇప్పటికే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. కరీంనగర్ లో ఓ ప్రైవేట్ చైల్డ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వద్ద మీడియా ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. ' కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో జరిగిన ఘటన దారుణం. ఇది పోక్సో కేసు. పిల్లల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య. దీనిని ప్రచారం చేయడంవల్ల వాళ్ల జీవితాలు ప్రమాదంలో పడతాయి. దయచేసి మీడియా సంయమనంతో వ్యవహరించాలి"అని అభ్యర్థించారు. "ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ గత 5 రోజుల నుండి లోతైన విచారణ జరిపించారు. నివేదిక తెప్పించారు. నిందితుడికి ఏ విధమైన ట్రీట్ మెంట్ ఇవ్వాలో ఆ ట్రీట్ మెంట్ ఇస్తున్నారు. ఈ వ్యవహారంలో హెడ్మాస్టర్ నిర్లక్ష్యం కూడా ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెను సస్పెండ్ చేశారు. వారి పాత్ర ఉంటే వాళ్లపైనా పోక్సో కేసు పెట్టేందుకు వెనుకాడవద్దని అధికారులకు చెప్పాను. పిల్లలకు భరోసా ఇవ్వడంతోపాటు వారి తల్లిదండ్రులు ఆందోళన పడకుండా ధైర్యం కల్పించాలని కోరిన. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి భరోసా కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు."అని వివరించారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని వంగర గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా "వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య దారుణం. నిర్బంధ విద్య కోసం ఇబ్బంది పెట్టకుండా విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించాలి. దురదృష్టమేమింటే ఆనాడు బీఆర్ఎస్ హయాంలోనూ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకున్నారు. బాసర ట్రిపుల్ ఐటీలోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగింది. నెలల తరబడి విద్యార్థులు ఆందోళన పట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పరిస్థితి మారుతుందేమోనని అందరూ భావించారు. కానీ కాంగ్రెస్ పాలనలోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. గురుకులాల, హాస్టళ్ల దుస్థితి మారలేదు. ఒక ఘటన జరిగితే అది మళ్లీ పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ ప్రభుత్వం గురుకులాలను, హాస్టళ్లను గాలికి వదిలేయడంవల్లే ఈ దుస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వంపై గురుకులాలు, హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా."అని వివరించారు.

**భారీ వర్షాల నేపథ్యంలో.**

మొంథా తుఫాను ప్రభావంవల్ల తెలుగు రాష్ట్రాలకు నేడు, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీంలను అలర్ట్ చేశాం. ఆంధ్రప్రదేశ్ లోని 19 జిల్లాల్లో వర్ష ప్రభావం భారీగా ఉన్నందున ఆ రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఇప్పటికే పంపించాం. ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. అవసరమైతే అదనపు టీంలను పంపేందుకు సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలోనూ పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రాణ నష్టం లేకుండా చూడాలి. కేంద్రం పక్షాన అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం."అని పేర్కొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన చందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 28:**
మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో హైదరాబాదు కోకపేటలో వారి నివాసంలో కాలం చేయడంతో వారి పార్థివ దేహానికి రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ నివాళి అర్పించారు. హరీష్ రావుకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు.

## నవంబర్ 4న కార్గో పార్సిల్ వస్తువులకు వేలం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 28:**
గోదావరిఖని, పెద్దపల్లి బస్టాండ్ లలో కార్గో పార్సిల్ కొరియర్ సర్వీసెస్ కౌంటర్ లకు చేరి డెలివరీ కాని వినియోగదారుల వస్తువులకు నవంబర్ 4న మంగళవారం వేలం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జోన్ లాజిస్టిక్ మేనేజర్ వెంకట నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో ఎలక్ట్రిక్ వస్తువులు, ఐరన్, ఇండస్ట్రియల్ స్పేర్ పార్ట్ లు, స్టేషనరీ అండ్ జనరల్ ఐటమ్స్ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పార్సిల్ విలువ 50 శాతం మేరకు తగ్గించి వేలం వేయడం జరుగుతుందని అయన తెలిపారు. మొత్తం 60 ఉత్పత్తులను గోదావరిఖని డిపో ఆవరణలో మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాట నిర్వహించనున్నామని అయన తెలిపారు. కాగా ఈ వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు వెంటనే ఈ కింద ఇచ్చిన 9154298557, 9949407275, 9154 298559, 9154298581 ఫోన్ నంబర్ల లో సంప్రదించాలని అయన కోరారు.

## బద్దిపోచమ్మకు ఘనంగా బోనాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ దేవాలయానికి మంగళవారం బోనాలతో భక్తులు పోటెత్తారు. సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వరాలయాల్లో మొక్కులు చెల్లించుకున్న భక్తులు తెల్లవారి బద్ది పోచమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఉదయం భక్తులు బోనం వండి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సులువుగా దర్శనమయ్యే విధంగా అనుబంధ ఆలయాల సూపరిండెంట్ గుట్ట రాజు, ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## శంకరమఠాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి

**- రాజన్న ఆలయ అభివృద్ధి పై పీఠాధిపతితో సమావేశం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**





ధర్మ విజయయాత్ర లో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారిని హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి వివరాలను భారతీస్వామివారికి ముఖ్యమంత్రి వివరించి, ఆశీస్సులు తీసుకున్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా చేగుంట పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం

**- రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి**
**- ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు ఎస్పి ఎస్ మహేందర్**
**- పలు పోలీస్ స్టేషన్లసిఐలు ఎస్ఐలు**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 28**
మెదక్ జిల్లాచేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, మంగళవారం నాడు చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేగుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి సేవాభావాన్ని చాటారు. రక్తదానం చేసిన సిబ్బందిని యువతను అదనపు ఎస్పీ ప్రశంసించి వారికి సర్టిఫికేట్లు అందజేశారు. అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందువరసలో ఉంటారు. ముఖ్యంగా రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి. మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో, ప్రమాద పరిస్థితుల్లో ఉన్నవారికి, తలసేమియా వంటి వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలవుతుంది. రక్తదానం ఒక మహత్తరమైన సేవ ం ఇది మనిషి ప్రాణాలను కాపాడే పవిత్రమైన కార్యం అని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డి.ఎస్.పి. నరేందర్ గౌడ్ , రామాయంపేట సి.ఐ. వెంకట రాజా గౌడ్ , తూప్రాన్ సి.ఐ. రంగా కృష్ణ గౌడ్ఎస్.ఐలు చైతన్య రెడ్డి శంకర్ సుభాష్ గౌడ్ రాజు , చేగుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దర్గా- కోటిలింగాల తొలగింపు పై స్పష్టత ఇవ్వండి



**- అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు**
**- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో దర్గా కోటిలింగాల తొలగింపు పై ప్రభుత్వ స్పష్టత ఇవ్వాలని, అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన భీమేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా గందరగోళం నెలకొందని, దేవాదాయ శాఖ అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని, అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోందని, కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, భక్తులకు ప్రతిరోజు మూడు నాలుగు గంటలు ప్రత్యేక దర్శనాలు కల్పించాలని, దర్గాను ఉంచి, కోటిలింగాలను తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందని, ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్ల కృష్ణ, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, రేణికింది అశోక్, కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు పదిహేను వేల రూపాయల చెక్కును అందజేసిన

### - పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి

**- యువ నాయకులు బుర్ర మురలీగౌడ్**



**తెలుగు వెలుగు వెల్దుర్తిమాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 28**
మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గొల్లఅంజయ్యకుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా15వేల రూపాయల చెక్కును అందజేసిన పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవ రెడ్డి యువ నాయకులు బుర్ర మురళిగౌడ్ఈసందర్భంగాగ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేయడం ఏమనగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం గ్రామానికి దాదాపుగా 60 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగింది ఇందులో ఇప్పటికే 30 లక్షల వరకు పనులు పూర్తి చేయడం జరిగిందిసిసి రోడ్లు మొదటి విడతగా 10 లక్షల రూపాయలతో పాఠశాలప్రహరీ గోడ పనులు చేయడం జరిగిందని మండలంలోని ఎక్కడా లేనివిధంగా మన గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు తీసుకురావడం ఎంతో సంతోషకరమని ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి సహాయం చేయడం అదేవిధంగా ఎవరైనా అత్యవసరంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇబ్బందులు ఉన్నప్పుడు వారి సొంత డబ్బులతో సహాయ సహకారాలు అందించడం అదేవిధంగా మన బొమ్మిడాల శంకరన్న ద్వారా కూడా ఆసుపత్రి బిల్లును తగ్గించడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాంకావున గ్రామ ప్రజలందరూ మీ ఆదరణ మాకుంటే ఇంకెన్నో అభివృద్ధి పనులు ఇంకెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్తాము ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శగ్రామం గా చేస్తాం మాటలో కాదు చేతల్లో చేస్తాం అన్ని గ్రామ ప్రజల్ని కోరడం జరిగింది..అలాగే వచ్చే స్థానికసంస్థల ఎన్నికలో మాకు మీ అమూల్యమైన ఓటు వేసి దీవించండి అని గ్రామ ప్రజల్ని కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రామా గౌడ్ గుర్రాల బాలేష్ పిల్లి మధు, పెద్దపులి సతీష్ సాలె దశరథ , గొల్ల స్వామి , కనుకుంటా కృష్ణ, కొత్తపల్లి నాగేష్ నర్సింలు గౌడ్ బుర్ర లింగం తలారి హనుమంతు రవీందర్, పిల్లి సుధాకర్ అందె నర్సింలు, రంగప్ప బాలేష్, పెద్దపులి రమేష్, బోను కృష్ణ, బండారి శ్రీకాంత్ సంద్ర విష్ణు విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456